సంప్రదించండి
కొమ్ము శ్రీనివాస్
9666023180,
9133023180





# విజయ భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక :179 రంగారెడ్డి: సంపదకులు : కుమార్ కురుమ 03 శుక్రవారం,జనవరి, 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur


## క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు

డి.గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్‌ల ఎంపిక

అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలు దీప్తి, యర్రాజీలకు చోటు

అర్జున అవార్డుకు 32మంది, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురి ఎంపిక

న్యూఢిల్లీ,జనవరి2 (విజయ భారతి)

క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది.







2

## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

దీప్తి జివాంజికి సిఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్, జనవరి2(విజయ భారతి)

తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శభాకాంక్షలు తెలిపారు.



2

## జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి

కోల్‌కతా, జనవరి 2(విజయ భారతి)

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ రాష్ట్రంలోకి చొరబాట్లకు కేంద్ర ప్రభుత్వం ముఖ్య పాత్ర పోషిస్తున్నదని విమర్శించారు. అందుకే బంగ్లాదేశీయుల చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానిది 'నీచమైన బ్లూప్రింట్' అని మండిపడ్డారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు బెంగాల్‌లో శాంతికి విఘాతం కలిగిస్తోందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇటీవల ఆరోపించారు.



2

## 14నుంచే రైతుభరోసా పంపిణీ



2లో

- రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన
- అసలుసిసలు సాగుదారులకే సాయం
- కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ



2

## రైతు భరోసాపై షరతులా..?

సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

హైదరాబాద్, జనవరి 2(విజయ భారతి)

రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషతరుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు.

## రైతుబంధు సాయంపై మీనమేషాలు

రైతులను తగ్గించేలా

కసరత్తు సరికాదు

కెసిఆర్ హయాంలో

రైతులందరికీ న్యాయం

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ

మాజీమంత్రి వేముల



8 లో

## ఖజానాను ఖాళీ చేసిన బిఆర్ఎస్

ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వస్తుంది

పార్టీ కార్యకర్తల భేటీలో మంత్రిపొన్నం

సిద్దిపేట,జనవరి2(విజయ భారతి)

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్ధిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటాం. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది. నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటా.. నా గెలుపుకు మీరంతా కష్టపడి పనిచేశారు. ఈ ప్రాంతానికి ఏం ఇచ్చిన రుణం తీర్చుకోలేను. ఎంత చేసినా తక్కువే.. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా పనిచేయండి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున్న తీసుకువెళ్లాలి. హుస్నాబాద్?కు 250 పడకల హాస్పిటల్ మంజూరు అయింది. ' అని పొన్నం ప్రభాకర్ అన్నారు.



విజయ భారతి
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## అన్నదాతలను వంచిస్తున్న ప్రభుత్వాలు !

వ్యవసాయ సంక్షోభాన్ని అధ్యయనం చేసి, అన్నదాతలను గట్టెక్కించే ప్రయత్నాలు ఏవీ ముందుకు రావడం లేదు. హామీలన్నీ అటకెక్కుతున్నాయి. ఎన్నికల ముందు అన్ని పార్టీలు అన్నదాతల గురించి, వారి సమస్యల గురించి చర్చిస్తారు. అందమైన అబద్దాలను ఇంపుగా చెబుతారు. గద్దెనెక్కాక యధావిధిగా మర్చిపోతున్నారు. అందుకే దేశంలో వ్యవసాయరంగం లాభసాటిగా లేకుండా పోతోంది. రైతులకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. మద్దతు ధరల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. దగాపడుతున్న అన్నదాతను ఆదుకునే ప్రయత్నాలు కేవలం కంటితుడుపు చర్యగానే ఉన్నాయి. సకాలంలో ఎరువుల అందవు. విత్తనాల కొరత యధావిధిగా ఉండనే ఉంటుంది. ఎరువులు, నకిలీ విత్తనాలు, మార్కెట్లో మోసాలను తట్టుకుని మనకు అన్నం పెడుతున్న రైతన్న విషయంలో ఏ ప్రభుత్వం అయినా న్యాయం చేయడం లేదు. నిలదీస్తే వారిని నిలువరిస్తున్నారు. దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణన లోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాం ఒక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లకు గురి చేస్తోంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతు న్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధరను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి తీసుకోవాలని లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. అలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బ్జడెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే– కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి. భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయ రంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. వీటి విషయంలో ఖచ్చితమైన నిబంధనలు రావాలి. అప్పనంగా రైతుల న ఉంచి భూములను లాక్కోవడం, వారికి అరకొరగా విదిల్చడం చేస్తున్నారు. మద్దతు ధరలు, ఎరువుల విధానం, మార్కెట్ల బలోపేతం వంటివన్నీ సక్రమంగా జరగాలి. భూములను అప్పనంగా గుంజుకునే విధానం పోవాలి.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**రాజేంద్రనగర్, జనవరి 2 (విజయ భారతి) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మైలార్ దేవ్ పల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓం ప్రకాష్, మామిడి శెట్టి శ్రీనివాస్, నర్సింహా యాదవ్, రాజు, కృష్ణ, పాండు రెడ్డి, శ్రీశైలం లు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



మొదటిపేజీ తరువాయి

## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం
## దీప్తి జివాంజికి సీఎం రేవంత్ అభినందనలు

**హైదరాబాద్,జనవరి2(విజయ భారతి)**

తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరఫున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్–2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అ÷–లథెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ,జనవరి2(విజయ భారతి)**

క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందిని అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది.భారత స్వాతంత్య్రం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అ÷–లథెటిక్స్),దీప్తి జువ్వాంజి ఉన్నారు. ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అ÷–లథెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్‌జీత్ సింగ్ (హాకీ) స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్) మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జుడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్)రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్), సుచా సింగ్ (అ÷–లథెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు. ఇక ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు) దక్కించుకున్న వారిలో సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), లైఫ్‌టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) ఉన్నారు.

## పెళ్లిపేరుతో మహిళకు వేధింపులు
## అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,జనవరి2(విజయ భారతి)**

ప్రేమ, పెళ్లి పేరుతో టీవీ సీరియల్ నటిని వేధింపులకు గురిచేసిన యువకుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఓ మహిళ(29) యూసుఫ్‌గూడ ప్రాంతంలో తన పిల్లలతో కలిసి నివసిస్తోంది. సెప్టెంబరు నెలలో ఓ సీరియల్‌లో చేస్తున్న సమయంలో బత్తుల ఫణితేజ అనే వ్యక్తితో ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. ఈ క్రమంలోనే నవంబరులో ఆమెను వివాహం చేసుకోవడానికి అతను ముందుకు రాగా.. తనకు పెళ్ళై భర్తకు దూరంగా, ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్న విషయాన్ని చెప్పి.. పెళ్లికి నిరాకరించింది. దీంతో అప్పటి నుంచి అతను అసభ్యకరమైన సందేశాలు, వీడియోలు ఆమె వాట్సప్‌నకు పంపుతున్నాడు. ఆమె అత్త ఇంటి చిరునామా తెలుసుకొని అక్కడికి వెళ్లి ఆమె గురించి చెడుగా చెప్పాడు. బాధితురాలు జూబ్లీహిల్స్‌లో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో నిందితుడు కాళ్ల బేరానికి వచ్చాడు. తన ప్రవర్తన కారణంగానే ఇదంతా జరిగిందని ఆమెకు సెల్ఫీ వీడియో పంపించాడు. బాధితురాలి క్యారెక్టర్‌ను దిగజార్చేవిధంగా దుష్ప్రచారం చేయడంతో ఫణి తేజను అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్టు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## 14నుంచే రైతుభరోసా పంపిణీ

**హైదరాబాద్,జనవరి2(విజయ భారతి)**

రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

మొదటిపేజీ తరువాయి

## రైతు భరోసాపై షరతులా..?
## సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

**హైదరాబాద్, జనవరి 2(విజయ భారతి)**

రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషతరుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి%ౌ% ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి :

**కోల్‌కతా, జనవరి 2(విజయ భారతి)**

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ రాష్ట్రంలోకి చొరబాట్లకు కేంద్ర ప్రభుత్వం ముఖ్య పాత్ర పోషిస్తున్నదని విమర్శించారు. అందుకే బంగ్లాదేశీయుల చొరబాట్లను బీఎస్‌ఎఫ్ అనుమతిస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానిది 'నీచమైన బ్లూప్రింట్' అని మండిపడ్డారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు బెంగాల్‌లో శాంతికి విఘాతం కలిగిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ఆరోపించారు. అలాగే ఓటు బ్యాంకు కోసం బంగ్లాదేశీయులకు సంబంధిత పత్రాలను టీఎంసీ అందజేస్తున్నదని, వారి చొరబాట్లకు సహకరిస్తున్నదని బీజేపీ విమర్శించింది. కాగా, గురువారం అధికారులతో సమావేశం సందర్భంగా సీఎం మమతా బెనర్జీ ఈ ఆరోపణలపై స్పందించారు. రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకు బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను కేంద్ర బలగాలు అనుమతిస్తున్నాయని ఆరోపించారు. కేంద్రం 'నీచమైన బ్లూప్రింట్' అమలు చేస్తున్నదని విమర్శించారు. 'వివిధ ప్రాంతాల నుంచి బెంగాల్‌లోకి చొరబాట్లను బీఎస్‌ఎఫ్ అనుమతిస్తోంది. మహిళలను చిత్రహింసలకు గురిచేస్తోంది. సరిహద్దులను టీఎంసీ కాపాడటం లేదు. సరిహద్దు మా చేతుల్లో లేదు. కాబట్టి చొరబాట్లను టీఎంసీ అనుమతించిందని ఎవరైనా ఆరోపిస్తే, అది బీఎస్‌ఎఫ్ బాధ్యత అని నేను ఎత్తి చూపుతా' అని అన్నారు. మరోవైపు సరిహద్దులో చొరబాట్ల గురించి రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్రం వద్ద కూడా సమాచారం ఉందని మమతా బెనర్జీ తెలిపారు. డీజీపీ రాజీవ్ కుమార్‌తోపాటు స్థానిక వర్గాల నుంచి తనకు సమాచారం అందిందని చెప్పారు. దీని గురించి కేంద్రానికి ఘాటుగా లేఖ రాస్తానని అన్నారు. అలాగే చొరబాట్లను బీఎస్‌ఎఫ్ అనుమతించే ప్రాంతాలను గుర్తించి దర్యాప్తు చేయాలని డీజీపీని ఆదేశిస్తానని స్పష్టం చేశారు. కాగా, పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో శాంతి నెలకొనాలని ఆశిస్తున్నట్లు మమతా బెనర్జీ తెలిపారు. 'మాకు శత్రుత్వం లేదు. కానీ గూండాలను ఇక్కడకు అనుమతిస్తున్నారు. వారు నేరాలకు పాల్పడి సరిహద్దు దాటి తిరిగి వస్తున్నారు. ఈ చొరబాట్లను బీఎస్‌ఎఫ్ అనుమతిస్తోంది. ఇందులో కేంద్రం పాత్ర కూడా ఉంది' అని అన్నారు. బెంగాల్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు ఆజ్యం పోసే ప్రయత్నం ఎవరైనా చేస్తే నిరసనలు తప్పవంటూ కేంద్రాన్ని హెచ్చరించారు.

# బండి రమేష్ కి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**కూకట్ పల్లి విజయ భారతి న్యూస్ ఆంగ్ల**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ని కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు , గ్రేటర్ హైదరాబాద్ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతి నగర్ గౌడ సంఘం అధ్యక్షులు గంట శ్రీనివాస్ గౌడ్, రాజేష్ యాదవ్, సుబ్బు నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర 2025 శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.



# హరిహర నామాలను లిఖించి రామకోటి రామరాజు అందజేసిన లాయర్లు

## ఈ లిఖిత యజ్ఞంలో పాల్గొనడం మా అదృష్టం: బార్ అసోసియేషన్

శివ, కేశవులకు బేధం లేదని శృంగేరి పీఠం వారు లోక కల్యాణర్థం లిఖిత యజ్ఞం చేపట్టిగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వారు శ్రీకారం చుట్టి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి భక్తునిచే లిఖింపజేస్తున్నారు. గురువారం నాడు ఈ లిఖిత యజ్ఞంలో గజ్వేల్ లాయర్లు పాల్గొని రామ, శివ నామాలను అక్కడే లిఖించి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం బార్ అసోసియేన్ అధ్యక్షులు చెన్రాజు పాండరి మాట్లాడుతూ మాకు సమయం కూడా దొరకదు అలాంటిది రామకోటి రామరాజు వల్ల మేమందరం నామాలను లిఖించి అందించే భాగ్యం కలగడం మా అదృష్టం గా భావిస్తున్నామన్నారు. ప్రతి భక్తునిచే లిఖిపజేస్తున్న రామకోటి రామరాజు



పట్టుదల అమోఘం అని లాయర్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తుల రాజు, ప్రధాన కార్యదర్శి మర్కంటి శ్రీను, కోశాధికారి నర్సింహా చారి, న్యాయవాదులు, బాల ముకుందర్ రెడ్డి, భాస్కర్, హరికృష్ణ, హరిశంకర్, శ్రీనివాస్, నాగిరెడ్డి, నరేష్ చారి, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన మేడ్చల్ మెట్రో సాధన సమితి

**విజయ భారతి కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద గురువారం మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిసి మేడ్చల్ ప్రాంతానికి మెట్రో సాధనలో కీలకంగా వ్యవహరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఉత్తర తెలంగాణ ప్రాంతానికి కీలకమైన కుత్బుల్లాపూర్ ప్రాంతం నుండి నిత్యం నగరానికి లక్షలాదిమంది ప్రయాణిస్తుంటారని, ప్రజల మనోభావాలను ప్రభుత్వానికి గుర్తుచేసి మెట్రో ను సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు కుంట సిద్ధిరాములు, మెట్రో సాధన సమితి కమిటీ సభ్యులు సంపత్ రెడ్డి, జార్జ్, మహేందర్ రెడ్డి, గోరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, పుప్పాల నాగరాజు, అనిల్ సామినేని, గిరిధర్, మోహన్ రెడ్డి, చిరంజీవి, సురేష్, భూపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ మేయర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు,ఎన్ఎంసి మునిసిపల్ సిబ్బంది

**విజయ భారతికుత్బుల్లాపూర్**

నిజాంపేట్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ను ఎన్ఎంసి మునిసిపల్ సిబ్బంది సాయి, హరి కృష్ణ, రమేష్, అరుణ్, వెంకట్, నంద కిషోర్, శివ, రాహుల్, రవి నాయకులు మంజునాథ్, దశరథ్,యువ నాయకులు ఆనంద్ రెడ్డి, అభిమానులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# కమ్మేసిన మంచు...

నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని పోతంగల్ మండలంలో అన్ని గ్రామాలలో కమ్మేసినపొగ మంచు కనిపించని సూర్యుడు ప్రజలకు రైతులు వాహనదారులు వాహనాలు నడపాలంటే ఇబ్బందికరంగా మారింది. పొట్టకూటి కోసం రైతు కూలీలు పొద్దు పొద్దున్నే లేచి పొలాల వెళ్లడానికి కూడా భయపెట్టే విధంగా కొద్ది దూరంలోనే మనిషి కనబడకపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. ఇలాగే ఉంటే రైతు కూలీలు కూడా పొద్దు పొద్దున్నే వెళ్లాల్సిన కూలీలే కాకుండా గ్రామ ప్రజలు భయంతో బయటకు రావాలంటే ఎక్కడ ఏముంది అనేది తెలవకుండా మారిన ఈ మంచు వలన ఇబ్బందికరంగా మారిందని ప్రజలు అంటున్నారు..





# కొత్త సంవత్సర కానుకగా కొత్త మెట్రో కారిడార్ల నిర్మించడం మన అదృష్టం

## -మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**విజయ భారతి కుత్బుల్లాపూర్**



గ్రేటర్ హైదరాబాద్ నగరానికి అనుసంధానిస్తూ రెండు కీలక మెట్రో కారిడార్లు నిర్మించడం పట్ల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చాలా తోడ్పడుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మెట్రో రైల్ ఫేస్-2 బీ లో భాగంగా ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్ బండ్,బోయిన్ పల్లి,సుచిత్ర సర్కిల్,కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్ల కోయ, ఓఆర్ఆర్ మీదిగా 23 కిలోమీటర్ల వరకు అదే విధంగా జెబియస్ నుండి షామీర్పేట్ వరకు 22 కిలోమీటర్ల వరకు నిర్మాణం పొడగించే ప్రతిపాధనపై సీఎం రేవంత్ రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలిపారు. మెరుగైన కనెక్టివిటీని కోరుకునే నివాసితులకు ఈ పొడిగింపు కల సాకారమైందన్నారు. గత ప్రభుత్వంతో ఈ అంశాన్ని ఎన్నిసార్లు లేవనెత్తినా పట్టించుకోలేదన్నారు. ఈ ప్రాంతాలకు మెట్రో సేవలను విస్తరిస్తున్నందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మనకు ముక్తిని శక్తిని ప్రసాదించేదే రామనామం

## అద్దాల మందిరం వద్ద పూజలు

## నిర్వహించిన రామకోటి రామరాజు



రామ నామమే శాశ్వతమని నమ్మిన హారేరామ హరేకృష్ణ భజన బృందం నేటికి 21వ వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద సీతారాములకు సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అద్దాల మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండనక, వాననక, చలిని కూడా లెక్క చేయకుండా ప్రతిరోజు రామాలయంకు ఉదయం 4గంటలవరకు చేరుకొని హారేరామ నామ సంకీర్తనను ప్రారంభించి సూర్యోదయం లోపే 6గంటలకు హారతి ఇచ్చేవాన్ని అని తెలిపారు. మనకు చివరి వరకు తోడు వచ్చేది, వెంట ఉండి నడిపించేది రామ నామమే అన్నారు. అందుకే ప్రతి రోజు రామనామాన్ని లిఖించి తరించాలన్నారు. ప్రస్తుతం అద్దాల మందిరం వద్ద నామ సంకీర్తన కొనసాగిస్తున్నామన్నారు.






# జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గచ్చిబౌలి కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి విజయ భారతి**

గచ్చిబౌలి విజయ భారతి న్యూస్ బీ శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై, పలు సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డితో చర్చించారు. ఈ కార్యక్రమం లో ఎస్ సి శంకర్ నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన కొలను

**విజయ భారతి కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తెలుగు దినపత్రిక ప్రజాజ్వాల నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లిలోని తన కార్యాలయంలో ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు ముదిరాజ్, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ..నిత్య నూతన కథనాలతో, ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా ప్రజాజ్వాల దిన పత్రిక పనిచేయడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ప్రజాజ్వాల దినపత్రిక మరింత అభివృద్ధి చెందలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టుకునేందుకు ప్రయత్నించిన వారిపై పులి దాడి

**జైపూర్, జనవరి 2 (విజయ భారతి):**

గ్రామంలో కొన్నిరోజులుగా సంచరిస్తున్న పులి మనుషులపై దాడి చేస్తున్నది. ఈ విషయం తెలిసిన అటవీశాఖ సిబ్బంది పలు వాహనాల్లో ఆ గ్రామానికి చేరుకున్నారు. పులిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే రెస్క్యూ వాహనంపై దాడికి పులి యత్నించింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సుమారు 42 పులులున్న సరిస్కా టైగర్ రిజర్వ్ నుంచి మూడు పులులు తప్పించుకున్నాయి. ఆ అటవీ ప్రాంతం సమీపంలోని గ్రామాల్లో అవి సంచరిస్తున్నాయి. పొలంలో పని చేస్తున్న మహిళతో సహా ముగ్గురు వ్యక్తులపై ఒక పులి దాడి చేసింది. వారిని జైపూర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, పులి సంచారం, దాడి గురించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. దీంతో పలు వాహనాల్లో ఆ గ్రామానికి చేరుకున్నారు. మత్తు ఇంజెక్షన్ ఇచ్చి పులిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా రెస్క్యూ వాహనంపై పులి దాడి చేసింది. దానిపైకి జంప్ చేసేందుకు ప్రయత్నించింది. ఆ తర్వాత పులి అక్కడి నుంచి పొదల్లోకి పారిపోయింది. మరోవైపు వారం కిందట సరిస్కా టైగర్ రిజర్వ్ నుంచి తప్పించుకున్న పులి నంబర్ 2402ను పట్టుకుని కాపాడేందుకు అటవీశాఖ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. అక్కడి నుంచి తప్పించుకున్న మరో రెండు పులులు జైపూర్ పరిధిలోని జామ్వా రామ్‌గఢ్ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. అయితే రెస్క్యూ వాహనంపై పులి దాడికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్

- బీసీ ఉద్యమంలో పాల్గొనాలని రవీందర్ యాదవ్ కు సూచన
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారాసదే అధికారం
- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి



**శేరిలింగంపల్లి విజయ భారతి న్యూస్**

భారాస ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు ఆంగ్ల నూతన సంవత్సర 2025 శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శేరిలింగంపల్లిలోని రాజకీయ అంశాలపై కొద్ది సేపు ముచ్చటించినట్లుగా ఆయన వెల్లడించారు. బీసీ ఉద్యమంలో ముందుండి పోరాడాలని, పార్టీ కూడా అదే స్ఫూర్తితో పని చేస్తుందని ఎమ్మెల్సీ కవిత సూచించారన్నారు. తెలంగాణలో బీసీలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తుందన్న విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా కృషి చేయాలని కోరినట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఏడాది రేవంత్ పాలనలో ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని రేవంత్ చూశారన్నారు. చివరికి కేసీఆర్ మొదలు పెట్టిన పనులను చేస్తున్నారని వెల్లడించారు. శామీర్ పేట్, మేడ్చల్ మార్గాలలో మెట్రోను విస్తరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనతో కేసీఆర్ చేసిన మంచి పనులు చెడిపినా చెడిపోవని, వాటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలంగాణలో వచ్చేది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

# గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గచ్చిబౌలి బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు

**శేరిలింగంపల్లి గచ్చిబౌలి విజయ భారతి న్యూస్**

ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ను గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ముఖ్య నాయకులు చెన్నం రాజు , నరేష్, అంజమ్మ, యాదగిరి, రమేష్ గౌడ్, శామ్లెట్ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నారాయణ, బాలకృష్ణ, బాలమణి, మాధవి, సుగుణ కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.











# నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ

**విజయ భారతి కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షల తెలియజేసారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ నూతన ఆంగ్లనామ సంవత్సరంలో ప్రజలంతా నూతన ఉత్తేజంతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు.అనంతరం దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్ గారి జన్మదిన సందర్భంగా పులే బొకె ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.తదుపరి ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు తెలుగు వార్త దినపత్రిక వారి నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను, పల్లవి కిడ్స్ ప్లే స్కూల్ వారి నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు.



# ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సంఘం సభ్యులు

**విజయ భారతి శేరిలింగంపల్లి**

శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీని గురువారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆయన నివాసంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం సభ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలెండర్, డైరీని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలతో తుల తూగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు బుల్లెట్ రవి, సీనియర్ పాత్రికేయులు దాసరి రాహుల్ ప్రదీప్, తెల్ల హరికుమార్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి నాయకులు

**శేరిలింగంపల్లి విజయ భారతి న్యూస్**

నూతన సంవత్సరం 2025 సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి జహంగీర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నాడు నగరంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పనిచేయాలన్నారు.స్థానికంగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎం బీసీ చైర్మన్ జైపాల్, నాయకులు అలీ బాబా, ఖాజా అజీమొద్దీన్, ఆయాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.





# కొనసాగుతున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె

**హైదరాబాద్, జనవరి 2 (విజయ భారతి):**

రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉపాధ్యాయుల సమ్మె కొనసాగుతోంది. 24వ రోజు ఉద్యోగులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ట్వీట్లను ఫ్లెక్సీ కొట్టించి నిరసన తెలిపారు. ఇక సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రుల ఫొటోలను ఫేస్ మాస్కులుగా ధరించిన నిరసన వ్యక్తం చేశారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆయా జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులు భారీ ర్యాలీ తీశారు. కలెక్టరేట్ల ఎదుట ఎస్ఎస్ఏ ఉపాధ్యాయుల రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. విద్యాశాఖలో ఎస్ఎస్ఏ ఉద్యోగులను విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు పలు జిల్లాల్లో వంటా వార్పు కార్యక్రమం కూడా నిర్వహించారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. నారాయణపేట, ఆదిలాబాద్, జనగామ, జోగులాంబ గద్వాలతో పాటు పలు జిల్లాల్లో వంటా వార్పు నిర్వహించారు.

# తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

## దీప్తి జివాంజికి సిఎం రేవంత్ అభినందనలు

**హైదరాబాద్,జనవరి2(విజయ భారతి)**

తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరఫున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ , మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# దీప్తి జువాంజిని విరించిన అర్జున అవార్డు

## పారిస్ట ఒలంపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ కైవసం

**హైదరాబాద్,జనవరి2(విజయ భారతి):**

తెలంగాణ అమ్మాయి దీప్తి జువాంజికి అర్జున అవార్డ్ వరించింది. దీప్తితో పాటు మరో తెలుగు యువతి అర్జున అవార్డుకు ఎంపిక అయ్యింది. విశాఖకు చెందిన అథ్లెట్ జ్యోతి యర్రాజి కూడా అర్జున అవార్డ్‌కు ఎంపికయ్యింది. వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి.. 2024లో పారిస్ వేదికగా జరుగిన పారాలింపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్న విషయం తెలిసిందే. 400 మీటర్ల టీ20 విభాగం ఫైనల్స్‌లో 55.82 సెకన్‌లలో రేస్‌ని కంప్లీట్ చేసి తెలంగాణ యువతి కాంస్య పతకం కొల్లగొట్టింది. తద్వారా పారాలింపిక్స్‌లో ఇంటలెక్చువల్ ఇంపెయిర్మెంట్ విభాగంలో భారత్‌కు తొలి ఒలంపిక్ మెడల్ సాధించిన అ÷-లథెట్‌గా దీప్తి దీప్తి జివాంజి రికార్డ్ క్రియేట్ చేసింది.

# ముగింపు దశకు ధాన్యం కొనుగోలు

## కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి

**విజయ భారతి న్యూస్ ముస్తాబాద్**



సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు ముగింపు దశకు చేరుకుందని గురువారము సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి వాట్సాప్ వేదికగా పేర్కొన్నారు. ఇప్పటివరకు 50లక్షల టన్నుల సేకరణ జరిగిందని, మరో వారం రోజుల్లో కొనుగోళ్లు పూర్తయ్యే అవకాశం ఉందని, కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు చెల్లింపులు జరిగాయని, క్వింటాళ్ల వారీగా రైతుల ఖాతాల్లో బోనస్ జమైందని, ఇప్పటి వరకు 9.38 లక్షల మంది రైతులకు రూ.11వేల కోట్లు రేవంత్ రెడ్డి సర్కార్ చెల్లించిందని అన్నారు.

# వివోఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

**విజయ భారతి న్యూస్ జనవరి 2 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండలంలోని వివొఎ సమావేశం నిర్వహించడం జరిగింది బోథ్ మండల వివో ఎ అధ్యక్షుడు ఎన్ స్వామి మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ వివో ఎలను వర్తింపచేయాలని గౌరవ వేతనం, పెంచాలని సెర్ప్ నుండి గుర్తింపు కార్డు ఇవ్వాలని వివొఎ వేత్తనం వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలని మాట్లాడడం జరిగింది అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న వివో ఎ యూనియన్ జేఏసీ ఏర్పడటం జరిగింది అందుమూలంగా ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల వివోఏ యూనియన్ గురు వారం నాడు సమావేశం ఏర్పాటు చేసి జేఏసి గా ఏర్పడడం జరిగింది బోత్ మండల్ వివోఏ కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా ఎన్ స్వామి కార్యదర్శిగా ఎం శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా స్వప్న కోశాధికారిగా రంజిత్ కుమార్ సాయ కార్యదర్శిగా మధుసూదన్ అదేవిధంగా బోథ్ మండలం నుంచి సోనాల మండలం ఏర్పడటం జరిగింది సోనాల మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది మండలానికి అధ్యక్షులుగా పవర్ శ్యామ్ రావు కార్యదర్శిగా భత్తుల రవీందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాణిక్ రావు సహా కార్యదర్శిగా సంగ్రామ్ కోశాధికారిగా నాగరాణి ఈ రెండు మండలాలను కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి వివోఏ సభ్యులు పాల్గొనడం జరిగింది



# ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ చేసిన డి ఐ ఈ ఓ రవీందర్ కుమార్

**విజయ భారతి న్యూస్ జనవరి 2 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం నాడు డిఐఈఓ రవీందర్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టిక, పలు రికార్డులను పరిశీలించారు. ప్రతి విద్యార్థి పట్టుదల క్రమశిక్షణతో చదువుకొని మంచి ప్రణాళిక ద్వారా ఉన్నత శిఖరాలను అవరోధించాలని అన్నారు. రానున్న వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి అయ్యేలా చూడాలని అధ్యాపక బృందాన్ని సూచించారు ఈ కార్య క్రమం ప్రిన్సిపాల్ సునిల్ కుమార్ అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు



# తమిళనాడులో ఘరానా మోసం 8 ప్రదేశాల్లో సోదాలు

**కోల్‌కతా, జనవరి 2 (విజయ భారతి):**

తమిళనాడులో ఘరానా మోసం జరిగింది. అయితే ఆ కేసుకు సంబంధించిన తనిఖీలు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు బెంగాల్‌లోని 8 ప్రదేశాల్లో సోదాలు చేపడుతున్నారు. కోల్‌కతాలో పార్క్ స్ట్రీట్, సాల్ట్ లేక్, బగుహతి ఏరియాల్లో తనిఖీలు జరుగుతున్నాయి. మరో జిల్లాలోని మూడు ప్రదేశాల్లో సోదాలు చేపడుతున్నారు. సాల్ట్ లేక్ ఏరియాలో ఇవాళ జరిగిన తనిఖీల్లో.. ఈడీ అధికారులు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. బగుహతి ఏరియాలో ఉన్న ఓ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో తనిఖీలు జరుగుతున్నట్లు ఈడీ అధికారి తెలిపారు. ఈశాన్య భారత్‌కు చెందిన పలు రాష్ట్రాల వ్యక్తులు ఈ క్రైంలో పాల్గొన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా,ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా

**విజయ భారతి న్యూస్ ఆదిలాబాద్**

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం పిట్ట బొంగరం గ్రామం లో నవజ్యోతి యూత్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా.మెగా రక్తదాన శిబిరం కు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్,ఐటిడిఎ పిఓ లను గ్రామస్తులు మేళతాళాలతో సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దాదాపుగా 150 మంది స్వచ్ఛందంగా శిబిరానికి వచ్చి రక్తదానం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మనిషి శరీరంలో ఐదు లీటర్ల రక్తం ఉంటుందని అందులో 330 ఎంల్ ల రక్తం మాత్రమే తీసుకోవడం జరుగుతుందని,రక్తదానం చేసేందుకు ఎలాంటి అపోహలను నమ్మవద్దని అన్నారు.రక్తదానం చేయడం వల్ల ముగ్గురు ప్రాణాలను కాపాడిన వారమవుతామని,ముఖ్యంగా ఎనీమియా,తల సేమియా తో పాటు గర్భిణీలు ప్రసూతి సమయంలో, ప్రమాదాల సమయాల్లో, కొంతమంది రోగుల శస్త్ర చికిత్సలకు రక్తం అవసరమవుతుందని తెలిపారు.మూఢనమ్మకాలను పక్కనపెట్టి రక్తదానం చేసేందుకు గిరిజనులు ముందుకు రావాలని,ప్రతి గ్రామాల్లో



యువత వైద్య ఆరోగ్య సిబ్బంది డ్వాక్రా మహిళలు రక్తదానం పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.పౌష్టికారలోపాన్ని దృష్టిలో ఉంచుకోవాలని,ఈ గ్రామం లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం,అందుకు స్వచ్ఛందంగా శిబిరానికి వచ్చి రక్తదానం చేయడం ఎంతో సంతోషకర విషయమని చెప్పారు. అనంతరం ఐటీడీఏ పీవో కుష్బూ గుప్త మాట్లాడుతూ రక్తహీనత ఎక్కువగా ఉందని ఎవరు బాధపడనవసరం లేదని ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో అన్ని రకాల పౌష్టికాహారం సరఫరా చేయడం జరుగుతుందని,అంతే కాకుండా ప్రతి ఒక్కరూ పల్లిపట్టిలు తినాలని,రక్తహీనత పై వైద్య ఆరోగ్యశాఖ ద్వార అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్,ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,అదనపు ఎస్పీ కాజల్,సభ అధ్యక్షులు వెట్టి రాజేశ్వర్ పటేల్, మాజీ ఐటీడిఏ చైర్మెన్ సిడాం భీం రావ్,రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్,డీఎమ్ అండ్ హెచ్ఓ నరెందర్ రాథోడ్,అదనపు డీఎమ్ అండ్ హెచ్ఓ మనోహర్, డీఎంఓ మెట్టపల్లి శ్రీధర్,తహసీల్దార్ ప్రవీణ్ కుమార్,ఎంపిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా గురుకులాల నిర్వహణ

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

**విజయ భారతి న్యూస్ ముస్తాబాద్**

పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా జిల్లాలోని గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ కేజీబీవీలను నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. గురువారం కలెక్టర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ పర్యవేక్షణ పై అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, కేజీబీవీ లలో విద్యార్థుల సంఖ్య, ఎంత మంది వంట మనుషులు ఉన్నారు..రోజు ఎంత మంది విధులకు హాజరు అవుతున్నారు, పారిశుద్ధ్య సిబ్బంది, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపడుతున్న చర్యలు, నాణ్యమైన భోజనం, త్రాగు నీటి సరఫరా, తదితర వివిధ అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, ఏకలవ్య మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇక నుంచి జిల్లా యంత్రాంగం పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ప్రతి కేజీబీవి నిర్వహణలో ఆయా



మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపిడిఓలు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని బాలికా రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవి లలో మహిళా సిబ్బంది మాత్రమే విధులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రానున్న 15 రోజులలో రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రభుత్వ హాస్టల్స్ లో చదివే విద్యార్థులకు హెల్త్ చెక్ అప్ నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని, ప్రతి నెల విద్యార్థులకు చెక్ అప్ జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.హాస్టల్స్ లో పిల్లలకు అవసరమైన కనీస సదుపాయాల కల్పన చర్యలు చేపట్టాలని, డార్మెంటరీలో పిల్లల సంఖ్య అనుగుణంగా అవసరమైన మంచాలు, దుప్పట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, పిల్లలకు డైనింగ్ ఏర్పాట్లు, హాస్టల్స్ పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని అన్నారు. పిల్లల అకాడమిక్ సంబంధించి గణితం, సైన్స్, ఆంగ్ల భాష పై అధికంగా శ్రద్ధ పెట్టాలని అన్నారు. కేజీబీవి లోని విద్యార్థులకు ఈ సబ్జెక్టు ఆన్ లైన్ ద్వారా కోచింగ్ అందిస్తున్నామని, మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సంతాప దినాలు ముగిసిన తర్వాత ఈ కోచింగ్ సౌకర్యాన్ని మిగిలిన రెసిడెన్షియల్ పాఠశాలలకు విస్తరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లోని స్టోర్ రూమ్, క్లీనింగ్ ఏరియా, వంట గది పరిసరాలు సంపూర్ణ పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ లను పారిశుద్ధ్య పర్యవేక్షణకు ఫార్మాట్ తయారు చేయాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యత అంశంలో రాజీ పడడానికి వీల్లేదని, ఒక సారి వినియోగించిన నూనె మరొక సారి వాడొద్దని అన్నారు.ఉపాధ్యాయులు కొరత ఎక్కడ ఉన్నా వెంటనే తెలియజేయాలని, పిల్లలు విద్యలో ఎక్కడ వెనుక పడవద్దని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం సరుకులు సరఫరా చేయని పక్షంలో కాంట్రాక్టర్ ను చేంజ్ చేయాలని అన్నారు. గురుకులాల నిర్వహణ సంబంధించి ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటి కప్పుడు మండల స్థాయిలో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, డిఈఓ జగన్మోహన్ రెడ్డి, ఎస్.డి.సి. రాదాబాయి, మండల ప్రత్యేక అధికారులు ఆర్ సి ఓ లు ప్రిన్సిపల్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు గెజిటెడ్ అధికారుల శుభాకాంక్షలు

**విజయ భారతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు అధ్యక్షులు సమర సేన, సెక్రెటరీ జబీ, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చంద్రకళ, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర్, ఆఫీస్ సెక్రటరీ వరుణ్, కార్యవర్గ సభ్యులు భాగ్యలక్ష్మి, వినయ్ మర్యాదపూర్వకంగా కలిసి, నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# అదనపు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

**విజయ భారతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ ను గురువారము జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ

## సమగ్ర నివేదిక సమర్పిస్తామని జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ వెల్లడి

విజయ భారతి న్యూస్ ప్రతినిధి

నిజామాబాద్ బ్యూరో





షెడ్యూల్డ్ కులాల్లో ఉపవర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ తో కూడిన ఏక సభ్య కమిషన్ గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో బహిరంగ విచారణ నిర్వహించారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల ప్రజాప్రతినిధులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయవాదులు, షెడ్యూల్డు కుల సంఘాల నాయకులు, వివిధ వర్గాల వారి నుండి వినతులు స్వీకరించి, వర్గీకరణపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. మాలలు, మాదిగలు, జంగములు, చిందులు, బేడ బుడగ జంగములు, బైండ్ల, మంగులతో పాటు వివిధ వర్గాల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ విజ్ఞాపనలు అందజేశారు. బుడగ జంగాలు, బైండ్ల, చిందులు తదితరులు తాము కొనసాగుతున్న వృత్తులు బహిర్గతం అయ్యేలా, సంప్రదాయ వేషధారణతో తరలివచ్చి కమిషన్ కు తమ స్థితిగతులను తెలియజేశారు. సామాజిక-ఆర్థిక వెనుకబాటు కారణంగా విద్య, ఉద్యోగాలు తదితర రంగాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ప్రస్తావిస్తూ పలువురు వర్గీకరణ ఆవశ్యకతను నొక్కి చెప్పగా, వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, వర్గీకరణ పేరుతో ఎస్సీలను విభజించడం సబబు కాదని మరికొందరు కమిషన్ కు తమ అభిప్రాయాలను వెల్లడించారు. బహిరంగ విచారణ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. అభిప్రాయాలు వెల్లడించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అంశంపై అన్ని వర్గాల వారి అభిప్రాయాలను తెలుసుకుని, క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ మేరకు కమిషన్ ఇప్పటివరకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను కలుపుకుని 9 జిల్లాలలో తన పర్యటనను పూర్తి చేసుకుందని, అందరి అభిప్రాయాలను సేకరించామని తెలిపారు. వర్గీకరణ అంశంతో పాటు సామాజిక స్థితిగతులకు సంబంధించి షెడ్యూల్డ్ కులాలకు చెందిన అన్ని వర్గాల వారు ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్భయంగా కమిషన్ కు తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని ఉమ్మడి జిల్లాలలో పర్యటించి, అందరి అభిప్రాయాలను సేకరించిన మీదట ప్రభుత్వానికి కమిషన్ సమగ్ర నివేదిక సమర్పిస్తుందని తెలిపారు. అంతకుముందు ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహం వద్ద కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల డీ.ఎస్.సీ.డీ.ఓ లు నిర్మల, రజిత తదితరులు స్వాగతం పలికారు. ఏకసభ్య కమిషన్ డాక్టర్ షమీమ్ అక్తర్ వెంట రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అదనపు సంచాలకులు శ్రీధర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన వారందరికీ గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ ఇవ్వాలి

## సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ డిమాండ్

విజయ భారతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మున్సిపాలిటీలోని ప్రజాలందరకి గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని కోరుతూ మున్సిపాలిటీ కార్యాలయం ముందు సీపీఐ ఎం.ఎల్. మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈధర్నా నుద్దేశించి మండల కార్యదర్శి కంకలి రాజన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 200 వందల యూనిట్ విద్యుత్ సబ్సిడీ, గ్యాస్ సబ్సిడీ సాంకేతిక లోపమని చాలామంది లబ్ధిదారులకు సబ్సిడీ అకౌంట్ లో పడటం లేదని అన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ నురాల్ నజీబ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్.మాస్ లైన్ మండల నాయకులు సామెల్, ప్రసాద్, సి.రాజు,మెస్త్రీ కుర్మన్న,కె. డి.ప్రేమరత్నం,భక్తరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారం కోసం డిటిఓను కలిసిన పెన్షనర్లు

విజయ భారతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

అదిలాబాద్ జిల్లా ట్రెజరి అధికారిణి హారికను ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.శశికాంత్, మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండరు, డైరీ అందజేశారు. తమ సమస్యలపై స్పందించాలని కోరగా, దీనిపై ఆమె సానుకూలత వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నూతుల దయాకర్ రెడ్డి, కార్య దర్శి జగన్ మోహన్, బాపురావ్, దేవిదాస్, రాజవర్ధన్, ఉమా కాంత్, జిలానీ, షబ్బీర్, మస్తాన్, ముఖీద్ పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలి

## - ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

విజయ భారతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కౌలు రైతు పల్లికొండ చిన్న నర్సయ్య ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై, దగ్ధమైన ఘటనలో ఐదు లక్షల వరకు ఆస్తి నష్టం మూడు లక్షల నగదు కోల్పోయిన విషయాన్ని, స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకు పోగా, ఆయన స్పందించారు. బాధితుడికి నష్టపరిహారంగా ప్రభుత్వ సహాయం అందజేసి ఆదుకోవాలని తాసిల్దార్ శ్రీధర్ కు ఎమ్మెల్యే సూచించారు



# దిల్ రాజా చిత్రం.. సంక్రాంతికి వస్తున్నాం..6న నిజామాబాద్ లో ఫంక్షన్..

## బందోబస్తు కోసం డీసీపీని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

విజయ భారతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

ప్రముఖ నిర్మాత ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నిర్మిస్తున్న లిసంక్రాంతికి వస్తున్నాంలి సినిమా ప్రీ రిలీస్ ఫంక్షన్ అనుమతి కోసం, ఈనెల 6న పాత కలెక్టరేట్ గ్రౌండ్లో ఫంక్షన్ రోజున శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేయాలని గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లో డిసిపి బస్వారెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి, వెల్మల్ గోపి, రవీందర్ రెడ్డి, నవీద్, ఉపేందర్ పాల్గొన్నారు.




# ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

విజయ భారతి న్యూస్ ప్రతినిధి దేవరకద్ర మహబూబ్ నగర్ జిల్లా.

దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజమూర్ శ్రీ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఆలయ హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. ఈ లెక్కింపును ఆలయ చైర్మన్ రాఘవేంద్ర చారి, ఈవో ప్రసాద్, దేవాదాయ శాఖ పరిశీలకులు, ఆలయ అర్చకులు హన్మేష చారి, జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్, సమక్షంలో ఉండిని లెక్కించగా ఆదాయం 7,67,044 రూపాయలు వచ్చిందన్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్, దేవరకద్ర మార్కెట్ యార్డ్ చైర్మన్ కథలప్ప, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీస్ యువతకు మూడు నెలల శిక్షణ కోర్సులు

విజయ భారతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ మైనారిటీల ఆర్థిక సంస్థ, హైదరాబాద్ వీసీ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, హైదరాబాద్ జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి 02-01-2025 నుండి 07-01-2025 వరకు అర్హులైన మైనారిటీ యువత (ముస్లింలు, సిక్కులు, జైనులు, బౌద్ధులు అండ్ పార్సీలు) నుండి ఆధార్ కార్డు, అర్హత ధృవీకరణ పత్రం, (2) ఫోటోలు మరియు వార్షిక ఆదాయ ధృవీకరణ పత్రం కాపీలతో ఆహ్వానిస్తున్నారు. యువత 2024-2025 సంవత్సరానికి శిక్షణ, ఉపాధి నియామక కార్యక్రమం కింద ఈ క్రింది కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలి. పదవ తరగతి లోపు విద్యార్హతతో అడ్వాన్స్‌డ్ ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, ఇంటర్, అంతకంటే ఎక్కువ విద్యార్హతతో వెబ్ డిజైనింగ్ అండ్ గ్రాఫిక్ డిజైనింగ్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, డిజిటల్ మార్కెటింగ్, టాలీని ఉపయోగించి అకౌంట్స్ అసిస్టెంట్, హార్డ్‌వేర్ నెట్‌వర్కింగ్, బిజినెస్ కన్సల్టెన్సీ, ఫుల్‌స్టాక్ డెవలపర్, UI/UX%డెవలపర్, FICO ట్యాలీ ERP, గ్రాఫిక్ డిజైనింగ్, డేటాబేస్ అడ్మినిస్ట్రేషన్, డేటా సైన్స్, సరఫరా గొలుసు నిర్వహణ, ఎలక్ట్రానిక్ భద్రతా వ్యవస్థ, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (MPHW), ప్రీ-ప్రైమరీ టీచర్స్ ట్రైనింగ్, డిజిటల్ మార్కెటింగ్ SMM, ఫ్రంట్ ఆఫీస్ అసోసియేట్ కోర్సులకు అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులు మీ దరఖాస్తును జిల్లా మైనారిటీల సంక్షేమ కార్యాలయం, హైదరాబాద్ జిల్లా, రూమ్ నెం. 601, 6వ అంతస్తు, హజ్ హౌస్, పబ్లిక్ గార్డెన్స్ ఎదురుగా, నాంపల్లి, హైదరాబాద్‌లో నమోదు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇమెయిల్: dmwohyd@gmail.com, Ph.నం.040-23240134 సంప్రదించాలి.

# మంత్రికి ఏఎంసి పాలకవర్గం శుభాకాంక్షలు

విజయ భారతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు మానాలమోహన్ రెడ్డిని, వేల్పూర్ ఏఎంసి చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి, వైస్ చైర్మన్, ఎంసీపి నర్సారెడ్డి, ముప్కాల్ ఎంసిపి మగిడి ముత్యం రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ జెడి రవి, మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# నాగోబా ఆలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

విజయ భారతి న్యూస్ ఆదిలాబాద్

జిల్లా ఆదిలాబాద్, ఇంద్రవెల్లి మండలంలో గల కేశ్లాపూర్ లోని నాగోబా ఆలయాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం సందర్శించారు.అనంతరం త్వరలో జరగనున్న నాగోబా జాతర ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, అదనపు ఎస్పీ కాజల్ పాల్గొన్నారు.



# వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల రాజకీయం

## పోటాపోటీగా ఆప్, బిజెపిల పోస్టర్ల యుద్ధం

**న్యూఢిల్లీ,జనవరి2(విజయ భారతి):**

అసెంబ్లీ ఎన్నికల వేళ.. దేశ రాజధాని దిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆమ్ఆద్మీపార్టీ, భాజపా పోటీపడి వినూత్న ప్రచారం చేస్తున్నాయి. ఒకరి లోపాలను మరొకరు ఎత్తిచూపుతూ, హామీల వర్షం కురిపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాజపా విడుదల చేసిన పోస్టర్‌కు ఆప్ తనదైనశైలిలో కౌంటర్ ఇచ్చింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్ ఒకే అడ్రస్‌లో వందల సంఖ్యలో బోగస్ ఓట్లు చేర్చారని భాజపా ఎక్స్ వేదికగా ఆరోపించింది. ఇంటి యజమానికి తెలియకుండా నకిలీ ఓటర్లను రిజిస్టర్ చేస్తున్నారని దుయ్యబట్టింది. ఇది కేజ్రీవాల్ కొత్త గేమ్ అంటూ తీవ్ర విమర్శలు చేసింది. ఆప్‌నకు నకిలీ ఓటర్లపై ప్రేమ అనే అర్థం వచ్చేలా ఒక పోస్టర్‌ను షేర్ చేసింది. దీనికి ఆప్ కౌంటర్ ఇచ్చింది. ఆ విమర్శను తిప్పి కొడుతూ 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్) అంటూ కేజ్రీవాల్ ఉన్న ఒక పోస్టర్ వీడియోను పంచుకుంది. ఇదిలాఉంటే.. దిల్లీలో ఓటర్లకు భాజపా నగదు పంపిణీ చేస్తోందని ఆమ్ఆద్మీ పార్టీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈమేరకు అరవింద్ కేజ్రీవాల్ ఆరెస్సెస్ అధ్యక్షుడు మోహన్ భాగవత్‌కు లేఖ రాశారు. కమలం పార్టీ చేస్తున్న తప్పిదాలను ఆరెస్సెస్ ఆమోదిస్తుందా? అని అందులో ప్రశ్నించారు. ఈ లేఖపై భాజపా స్పందిస్తూ.. ఇలా మీడియా దృష్టిని ఆకర్షించడం కోసం ఆరెస్సెస్ అధ్యక్షుడికి లేఖ రాయడానికి బదులు ఆ సంస్థ నుంచి సేవా స్ఫూర్తిని నేర్చుకోవాలని కేజ్రీవాల్‌కు హితవు పలికింది. దేశ రాజకీయాల్లోనే ఆప్ అవిశ్వసనీయ పార్టీకి ఉదాహరణ అని, దీనిని ప్రజలు అర్థం చేసుకున్నారని భాజపా అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది ఎదురుదాడి చేశారు. అబద్ధాలు చెప్పడం మానుకోవడానికి నూతన సంవత్సరం రోజున కేజ్రీవాల్ తీర్మానించుకోవాలని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ కేజ్రీవాల్‌కు మరో లేఖ రాశారు.



# నేడు ఇందిరాపార్కు వద్ద మహా సభ

**హైదరాబాద్, జనవరి 2 (విజయ భారతి):**

కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరిం చుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేయడానికి రేపు ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు కవిత తెలిపారు. బీసీ మహాసభ పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత ఆవిష్కరించారు.

# చెట్టును ఢీకొట్టిన ఆటో..

## 15 మంది కూలీలకు గాయాలు

**మెదక్, జనవరి 2 (విజయ భారతి):**

కారును తప్పించబోయి ఓ ఆటో చెట్టును ఢీ కొట్టడంతో పలువురు కూలీలు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల వద్ద గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ఆటో చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న 15 మంది కూలీలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను నర్సాపూర్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

**రాజన్న సిరిసిల్ల, జనవరి 2 (విజయ భారతి):**

అమ్మాయికి న్యూ ఇయర్ విషెస్ చెప్పాడమే ఆ విద్యార్థి పాలిట శాపమైంది. ఎంతో ఉత్సాహంగా తన క్లాస్‌మేట్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో ఆగ్రహించిన బాలిక కుటుంబ సభ్యులు సదరు విద్యార్థిపై దాడి చేశారు. దీంతో మనస్థాపం చెందిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంభీరావు పేట మండలం భీముని మల్లారెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శివకిశోర్ అనే10వ తరగతి విద్యార్థి న్యూ ఇయర్(బుధవారం) సందర్భంగా తన క్లాస్‌మేట్ అమ్మాయికి విషెస్ చెప్పాడు. కాగా, మా అమ్మాయికి విషెస్ చెప్తావా అని బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు శివకిశోర్‌పై దాడి చేశారు. మనస్థాపానికి గురైన శివ కిశోర్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్య విషయం తెలుసుకొని అమ్మాయి కుటుంబ సభ్యులు, బంధువులు పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పరాహ అవతారంలో రామయ్య

**భద్రాచలం, జనవరి 2 (విజయ భారతి):**

దక్షిణాది అయోధ్య భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి అధయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో స్వామివారు దర్శనమిస్తున్నారు. ఇందులో భాగంగా మూడో రోజైన గురువారం వరాహ అవతారంలో స్వామి వారు భక్తులకు అభయమిస్తారు. మహానివేదన అనంతరం స్వామివారికి తిరువీధి సేవ నిర్వహిస్తారు. నృత్యాలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో విహరిస్తారు. కాగా, రెండో రోజైన బుధవారం స్వామివారు కూర్మావతారంలో దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని మేళతాళాల నడుమ మిథిలా స్టేడియం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం కూర్మావతారంలో ఉన్న స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా జనవరి 9న తెప్పోత్సవం, 10న ఉత్తర ద్వార దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల సందర్భంగా జనవరి 10 వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు.



# చిన్మోయ్ కృష్ణ దాస్‌కు దక్కని బెయిల్

## 11మంది లాయర్ల బృందం ప్రయత్నాలు విఫలం

**ఢాకా,జనవరి2(విజయ భారతి):**

దేశ ద్రోహం నేరారోపణతో బంగ్లాదేశ్‌లో అరెస్టయి జైల్లో ఉన్న హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్‌కు ఊరట లభించలేదు. ఆయన బెయిల్ పిటిషన్‌ను చటోగ్రామ్‌లోని కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం 11 మంది లాయర్ల బృందం ప్రయత్నించినప్పటికీ అది ఫలించలేదు.బంగ్లాదేశ్ లోని చటోగ్రామ్ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో 30 నిమిషాల పాటు ఈ బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. చిన్మయ్ అరెస్టు అనంతర పరిణామాలను దృష్టిలోపెట్టుకొని గురువారం న్యాయస్థానం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా.. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ప్రస్తుతానికి ఆయనకు బెయిల్ ఇవ్వలేమని కోర్టు తేల్చిచెప్పింది.బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్ కృష్ణదాస్ గతేడాది నవంబరులో చిట్టగాంగ్‌లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడ బంగ్లా జాతీయజెండాను అగౌరవ పరిచారనే అభియోగాలపై 2024 నవంబరు 25న పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. అనంతరం జైలుకు తరలించారు. ఆయన తరఫున వాదనలు వినిపించేందుకు ఓ న్యాయవాది ప్రయత్నించగా.. అతడిపై ఆందోళనకారులు దాడి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కేసును టేకప్ చేయగా.. ఆయనపైనా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో చిన్మయ్ కేసును వాదించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. చివరకు చిన్మయ్ భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోతే అనే సంస్థ.. 11 మందితో లాయర్ల బృందాన్ని ఏర్పాటుచేసింది. హిందూ సాధువు చిన్మోయ్ కృష్ణ దాస్ బంగ్లాదేశ్‌లో నెల రోజులకు పైగా జైలులో ఉన్నారు. ఈ క్రమంలో కూడా ఆయనకు మళ్లీ షాకింగ్ న్యూస్ వచ్చింది. గురువారం చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ జరిపి ఆయన బెయిల్‌ను తిరస్కరించారు. దీంతో



చిన్మయ్ దాస్ మరికొంత కాలం జైల్లోనే ఉండాల్సి ఉంటుంది. బెయిల్ విచారణ సమయంలో 11 మంది న్యాయవాదులతో కూడిన బెంచ్ విచారణలో పాల్గొన్నా కూడా, చిన్మోయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ లభించలేదు. అంతకుముందు డిసెంబర్ 11న బంగ్లాదేశ్ కోర్టు దాస్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను విధానపరమైన లోపాల కారణంగా తిరస్కరించింది. ఇది చాలా బాధాకరమైన వార్త అని కోల్‌కతా ఇస్కాన్ వీపీ రాధా రామన్ అన్నారు. ప్రపంచం మొత్తం దీన్ని గమనిస్తోందన్నారు. కొత్త సంవత్సరంలో చిన్మయ్ ప్రభుకి స్వేచ్ఛ లభిస్తుందని అందరూ ఆశించారని పేర్కొన్నారు. అయితే 42 రోజుల తర్వాత కూడా ఈరోజు విచారణలో ఆయన బెయిల్ తిరస్కరించబడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆయనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.చిన్మోయ్ కృష్ణ దాస్‌పై బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచినట్లు ఆరోపణలు పెడుతూ దేశద్రోహం కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో ఆయన తరపున న్యాయవాది అపూర్బా కుమార్ భట్టాచార్జీ నేతృత్వంలో బంగ్లాదేశ్ న్యాయవాదులు వాదిస్తున్నారు. 2024 నవంబర్ 25న ఛటోగ్రామ్‌లోని హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి చిన్మోయ్ కృష్ణ దాస్‌ను అరెస్టు చేసిన తరువాత, బంగ్లాదేశ్ న్యాయవాదుల బృందం ఈ కేసును విచారిస్తోంది. చిన్మోయ్ కృష్ణ దాస్ అరెస్టు తరువాత 2024 నవంబర్ 25న చటోగ్రామ్‌లోని న్యాయస్థానం ఆయనపై దేశద్రోహం కేసులో విచారణ ప్రారంభించారు. ప్రస్తుతం ఆయన జైలులో ఉన్నప్పటికీ, ఆయన తరపున న్యాయవాదులు బెయిల్ కోసం అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం ఛాతీ నొప్పి కారణంగా న్యాయవాది చిన్మోయ్ కృష్ణ దాస్ కార్డియాలజీ విభాగంలో చేరారు. భౌతిక అస్వస్థత కారణంగా జనవరి 2న చిట్టగాంగ్ కోర్టులో దేశద్రోహం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న చిన్మోయ్ కృష్ణ విచారణకు ఆయన హాజరుకాలేదు. చిన్మయ్ దాస్ అరెస్టుపై, దాస్ బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటు న్నారని ఆయనపై వచ్చిన ఆరోపణల గురించి ఢాకా పోలీసులు తెలిపారు. చిన్మయ్ దాస్‌పై బీఎన్పీ మాజీ నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఈ ఆరోపణలు చేశారు. అక్టోబర్ 25న చిట్టగాంగ్‌లో హిందూ సంఘాల ర్యాలీ జరిగిందని ఖాన్ ఆరోపించారు. అక్కడే చిన్మోయ్ దాస్, మరో 18 మంది వ్యక్తులు బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారని అన్నారు. అయితే ఆ సమయంలో బీఎన్పీ నేతగా ఉన్న ఫిరోజ్ ఖాన్ పార్టీ ఆరోపణలు చేసిన కొద్ది రోజులకే బీఎన్పీ నుంచి బహిష్కరించబడ్డారు.

# ప్రయాగ్ రాజ్‌లో మొదలైన కుంభ ఏర్పాట్లు

## అఖాడాల రాకతో సర్వత్రా సందడి వాతావరణం



**లక్నో,జనవరి2(విజయ భారతి):**

ప్రయాగరాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు సంబంధించి సందడి మొదలయ్యింది.ఈ రోజుల్లో సూర్యోదయానికి ముందే నదిలో స్నానమాచరిస్తారు. స్వాతంత్ర్యానికి ముందు వరకూ అఖాడాలు, నాగ సాధువుల ఆధ్వర్యంలోనే మహా కుంభమేళా జరిగేది..కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వా ఆధ్వర్యంలో మహాకుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు జరుగుతున్నాయి. అప్పటి నుంచి సాధువుల పాత్ర పరిమితం అయింది. జనవరి 13 భోగి నుంచి ఫిబ్రవరి ఆఖరివారం శివరాత్రి వరకూ ప్రయాగరాజ్ లో జరిగే మహాకుంభమేళాకి దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కుంభమేళాలో సాధువులు, సన్యాసులు, అఘోరాలు, నాగ సాధువులు దర్శనమిస్తారు. వీరంతా ఆధ్యాత్మిక జీవితాన్ని సంపూర్ణం చేసుకునేందుకు భౌతిక ఆనందాలను విడిచిపెట్టి మోక్షాన్ని అన్వేషిస్తూ ఆఖరి శ్వాస వరకూ ఉండిపోతారు. మనదేశంలో ఇలాంటి వారు దాదాపు 50 లక్షల మంది వరకూ ఉన్నారని అంచనా. కుంభమేళా లాంటి అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవాల సమయంలో వీరు ఎక్కువగా కనిపిస్తారు.ప్రయాగ్ రాజ్ లో జరగనున్న మహాకుంభమేళాకి అఖాడాల సందడి మొదలైంది. వీరి ప్రవేశంతో మహాకుంభమేళా వేడుకలో మరింత భక్తిపూర్వకంగా మారింది. ఆచార్య మహామండలేశ్వర స్వామి విశ్వాత్మానంద సరస్వతి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన యాత్ర గజాననుడి సవారీతో ప్రయాణం ప్రారంభించారు. మొదట గజాననుడి సవారీ తర్వాత ఇతర దేవతల సవారీలు కూడా యాత్రలో చూడొచ్చు. అఖాడా లను చూసేందుకు భక్తులు భారీగా తరలిచ్చారు. 20 మందికి పైగా మహా మండలేశ్వరులు, రెండు వందల మందికి పైగా నాగ సన్యాసులు యాత్రలో పాల్గొన్నారు. యాత్ర చేస్తూ మహాకుంభమేళాకి తరలివెళుతున్న అఘోరాల ఆశీర్వాదం కోసం భక్తులు పోటీ పడ్డారు. యాత్రలో పూలతో అలంకరించిన ఈటెలు ఉన్నాయి...వీటిలో 'సూర్య ప్రకాష్' అనే ప్రత్యేక బల్లెం ఉంటుంది..ఇది కేవలం ప్రయాగ్‌రాజ్ మహాకుంభ సమయంలో మాత్రమే అఖాడాలు ఆశ్రమం నుంచి బయటకు తీసుకొస్తారు. కుంభమేళాలో నాగ సాధువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. వీరి జీవన శైలి మిగిలిన ప్రజల కన్నా పూర్తి భిన్నంగా ఉంటుంది. సనాతన ధర్మాన్ని రక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు. దుస్తులు, బంధాలను త్యజించి మనసుతో శరీరాన్ని శాసిస్తారు. నిరంతరం ధ్యానంలో ఉంటారు. బ్రహ్మచర్యం పాటిస్తారు. జనావాసాలకు దూరంగా ఉంటారు. అందుకే కుంభమేళా లాంటి ప్రత్యేక సమాయాల్లో గుంపులుగా తరలివచ్చే వీరిని చూసేందుకు భక్తులు పోటీపడతారు. నాగసాధువులు తమ ప్రతిజ్ఞలో భాగంగా కనీసం 12 సంవత్సరాలకు ఒకసారి కుంభమేళాలను సందర్శించాల్సి ఉంటుంది. కుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాల్లో సాధువులు భారీగా పాల్గొనేలా చేయడంలో అఖాడాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. సాధు సంస్థలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు, సనాతన జీవన విధానాన్ని రక్షించేందుకు ఆదిశంకరాచార్యులు ఎనిమిదో శతాబ్దంలో అఖాడాలను స్థాపించారు. ఇప్పుడు కుంభమేళాలో ఎక్కువమంది సాధువులు పాల్గొనేలా చేయడంలోనూ అఖాడాలదే కీలకపాత్ర.

# పెరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓట్లు

## రెండు విడతల్లో 3,41,313 మంది నమోదు

నిజామాబాద్,జనవరి2(విజయ భారతి):

ఈ ఏడాది మార్చిలో నిర్వహించనున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి 2019 ఎన్నికల్లో 1.96 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోగా.. ఈ సారి రెండు విడతల్లో 3,41,313 మంది ఎన్ రోల్ చేసుకున్నారు. వీరిలో 2,18,060 మంది మేల్ గ్రాడ్యుయేట్స్ ఉండగా, ఫిమేల్ గ్రాడ్యుయేట్లు 1,23,250 మంది, థర్డ్ జెండర్ గ్రాడ్యుయేట్లు ముగ్గురు ఉన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు 25,921 మంది నమోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 16,364 మంది, స్త్రీలు 9,557 మంది ఉన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు అవకాశం కల్పించారు. డిసెంబర్ లో మరో చాన్స్ ఇచ్చారు. కొత్తగా ఏర్పడిన 15 జిల్లాల పరిధిలోని 271 మండలాల్లో ఎన్ రోల్ మెంట్ జరిగింది. ఎమ్మెల్సీ క్యాండిడేట్లుగా పోటీ చేయాలనుకుంటున్న వారు 'మిస్డ్ కాల్' క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రత్యేకంగా టీమ్?లు ఏర్పాటు చేసి.. గ్రాడ్యుయేట్ల నుంచి డిగ్రీ మెమో, ప్రొవిజనల్స్, ఓటరు ఐడీ సేకరించి ఆన్ లైన్ లో అప్లై చేయించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 1,62,464 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 46,409 ఓటర్లు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 67,738 మంది, ఉమ్మడి మెదక్ జిల్లాలో 64,702 మంది నమోదయ్యారు. కొత్త జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా 69,657 మంది ఓటర్లతో కొత్త కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో ఉంది. 2,420 మందితో జయశంకర్ భూపాలపల్లి జిల్లా(కాటారం, మల్హర్ రావు, మహాదేవ్‌పూర్, పలిమెల, ముత్తారం మండలాలు) చివరి స్థానంలో ఉంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 25,921 మంది టీచర్లు అప్లై చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 4,020 మంది ఉండగా, నిజామాబాద్ జిల్లాలో 3,529 మంది, సిద్ధిపేట జిల్లాలో 3,052 మంది నమోదు చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అతి తక్కువగా 81 మంది నమోదు చేసుకున్నారు.

# ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు

యాదాద్రి భువనగరి,జనవరి2(విజయ భారతి):

మన బియ్యానికి విదేశాల్లో గిరాకీ పెరుగుతున్నది. అక్కడి ప్రభుత్వాలు దిగుమతికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. దీంతో యాదాద్రి జిల్లా నుంచి ఫిలిప్పీన్స్ దేశానికి బియ్యం ఎగుమతి కానున్నాయి. ఈ మేరకు బియ్యం పంపించడానికి జిల్లాలోని నాలుగు మిల్లులు అంగీకరించాయి. మిల్లుల నుంచి కాకినాడ పోర్ట్ వరకూ బియ్యాన్ని లారీలో పంపిస్తారు. అక్కడి నుంచి ఫిలిప్పీన్స్‌కు తరలిస్తారు.బియ్యం కోసం గతేడాది ఫిలిప్పీన్స్ దేశం.. సర్కారును సంప్రదించింది. దీంతో ఆ దేశంతో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ అప్పట్లోనే చర్చించారు. బియ్యంలో నూక 5 శాతానికి మించకుండా ఎగుమతి చేయాలని ఆ దేశం కోరడంతో రాష్ట్రం నుంచి లక్ష టన్నుల బియ్యం ఎగుమతికి ప్రభుత్వం ఓకే చెప్పింది. పౌరసరఫరా శాఖ కమిషనర్ డీఎస్ చౌహన్ సమావేశం ఏర్పాటు చేసి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేసే విషయంలో మిల్లర్లతో చర్చలు జరిపారు. జిల్లాలోని కాదంబరీ, యాదాద్రి, మల్లికార్జున, విద్య మిల్లుల్లోని బియ్యాన్ని లారీల ద్వారా కాకినాడ పోర్టు వరకూ తరలిస్తారు. అక్కడి నుంచి ఓడల ద్వారా ఫిలిప్పీన్స్?కు పంపిస్తారు. 10 వేల టన్నులను ఫిలిప్పీన్స్?కు పంపించడానికి ఓకే చెప్పాయి. అయితే సీఎంఆర్‌కు 25 శాతం నూకను ప్రభుత్వం అంగీకరించేది.. ఇప్పుడు 5 శాతం నూకతోనే బియ్యం పంపించాల్సి ఉంటుంది.

# తమిళనాడు సరిహద్దు గ్రామాల్లో జల్లికట్టు సంక్రాంతికి ముందే

## మొదలైన సందడి

చిత్తూరు,జనవరి2(విజయ భారతి):

తమిళనాడు సంస్కృతి పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ కు పాకుతుంది. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగకు ముందు తమిళరాడెలో జల్లికట్టు పోటీలు నిర్వహిస్తారు. అయితే ప్రతి ఏడాది ఈ పోటీల చుట్టూ వివాదం జరుగుతుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జల్లికట్టు సంబరాలు ప్రారంభం అయ్యాయి. ఈ సంబరాలు నెల రోజుల పాటు రోజుకో గ్రామంలో జరగనున్నాయి. ఈ సంబరాలకు నిర్వాహకులతో పాటు స్థానిక అధికారులు, పోలీసులు, ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు .తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కొత్తశానంబట్లలో పశువుల పండుగ(జల్లికట్టు) నిర్వహించారు. పరిసరాల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పశువులను తీసుకొచ్చారు. వీటికి కొమ్ములు చెలిగి, రంగులు వేసి కొప్పులను తొడిగారు. నాయకులు, సినీనటులు, దేవుళ్ల ఫొటోలతో అలంకరించారు. రంగు కాగితాలు అంటించిన చెక్క పలకలతో పాటు, నగదు, దుస్తుల, విలువైన వస్తు సామగ్రిని కట్టారు. గ్రామ నడివీధిలో పశువులను గుంపులుగా వదిలారు. వేలాది మంది యువకులు అ÷-లలె అవతల నిలబడ్డారు. కోడెగిత్తలను నిలువరించేందుకు పోటీపడ్డారు. చెక్కపలకలను చేజిక్కించుకోవడంలో యువకుల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. కొందరు కింద పడటంతో పదిమందికిపైగా తీవ్రగాయాలు కాగా.. . మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. చెక్క పలకలను చేజిక్కించుకున్న యువకులు ఉత్సహంగా కేరింతలు కొట్టారు. పశువుల పండగను తిలకించడానికి వచ్చిన వారందరికీ గ్రామస్తులు భోజనం, తాగునీటి సౌకర్యం కల్పించారు...

# బీఆర్ఎస్‌లోకి చేరిన పీవీ మహేశ్ రెడ్డి

హైదరాబాద్,జనవరి 2 (విజయ భారతి):

నిర్మల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నాయకులు పీవీ మహేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో మహేశ్ రెడ్డి గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా మహేశ్ రెడ్డికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నిర్మల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# రైతుబంధు సాయంపై మీనమేషాలు

నిజామాబాద్,జనవరి 2(విజయ భారతి):

సంక్రాంతి నుంచి రైతుభరోసా అమలు చేస్తామన్న రేవంత్ సర్కారు మీనమేషాలు లెక్కిస్తూ రైతులను దగా చేసే ప్రయత్నాల్లో ఉందని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శించారు. ఏడాదిగా రైతుబంధును ఆపేసిన కాంగ్రెస్ తీరుపై రైతుల్లో జోరుగా చర్చ జరుగుతున్నదని అన్నారు. రుణమాఫీకి రైతుబంధు డబ్బులను ఉపయోగించి, ఇప్పుడు ఏడాదైనా కాలక్షేపం కబుర్లతో కాలయాపన చేస్తోందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంలో తీసుకురానున్న మార్పులపై సర్వత్రా ఆందోళన నెలకొన్నదన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లు అందరికీ పెట్టుబడి సాయం ఇవ్వాలని ఆమన డిమాండ్ చేశారు. రైతుబంధు పథకంలో మార్పులకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎవరికి అన్యాయం చేసినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కుటుంబం యూనిట్‌గా అమలు చేయాలని చూస్తున్నది. అలాగే, ఎన్ని ఎకరాలు ఉన్నా ఐదు లేదా ఏడు ఎకరాలకు మాత్రమే ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. పైగా రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నదని అన్నారు. వీటన్నటిపైనా వివరణ ఇవ్వాలన్నారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి జిల్లాలోని 5 లక్షల మందికి పైగా రైతులకు పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందేది. రెండు సీజన్లలో కలిపి రూ.వెయ్యి కోట్ల దాకా రైతులకు లబ్ది చేకూరేది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెట్టుబడి సాయం ఆగిపోయింది. వానకాలంలో ఇవ్వకుండా ఎగ్గొట్టిన రేవంత్ సర్కారు.. యాసంగికి సంబంధించి

పసుపు పంట సాగు చేసే వారికి ఏడాది కాలం గడిచి పోతున్నది. 9 నెలల పసుపు పంటను సాగు చేసే వారికి ఏ ప్రాతిపాదికన రైతుభరోసా అందిస్తారో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.2 లక్షల్లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ సర్కారు నాలుగు విడుతల్లో కలిపి కొంత మంది రైతులను మాత్రమే రుణ విముక్తులను చేసిందని అన్నారు. చాలామందికి ఇప్పటికీ మాఫీ జరగేలదని అన్నారు. దీనిపై కప్పదాటు వ్యవహారం సాగిస్తోందని వేముల మండిపడ్డారు. సగం మందికి మొండిచేయి చూపింది. సాంకేతిక కారణాలను చూపి చాలా మందికి రుణమాఫీ ఎగ్గొట్టారు. కుటుంబంలో ఒకరికే రుణమాఫీ అంటూ సగానికి ఎక్కువ మందిని పక్కకు జరిపింది. తాజాగా రైతుభరోసా పథకం అమలులోనూ ఇదే అస్తవ్యస్త విధానం కనిపిస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రెండు పంట సీజన్లలో కలిపి ఏడాదికి రూ.15 వేల చొప్పున సాయం అందాల్సి ఉండగా, ఇప్పటికీ చిల్లి గవ్వా అందలేదని గుర్తు చేశారు. రైతు డిక్లరేషన్ పేరిట అనేక వరాలు కురిపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. అమలులో మాత్రం విఫలమైందన్నారు.. రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి కొంత మందికే మాఫీ చేసి చేతులు దులుపుకున్నదన్నారు. రైతుబంధు పథకం అమలు చేయకుండా రైతులను దారుణంగా మోసగించింది. రైతుబంధు కింద ఇస్తున్న రూ.5 వేలను రూ.7,500కు పెంచి రైతుభరోసా పథకం తీసుకొస్తామన్న హామీ ఏడాది దాటినా అమలు కాలేదు. రెండు సీజన్లకు సంబంధించి పెట్టుబడి సాయం ఎగ్గొట్టిన ప్రభుత్వం.. సంక్రాంతి నుంచి ఇస్తామని ప్రకటించింది.రైతుభరోసా విధివిధానాల ఖరారుపై సర్కారు దృష్టి సారించినా అవి ఏమిటో చెప్పడం లేదన్నారు. అందరికీ పెట్టుబడి సాయం ఇస్తారా? లేక కొందరికే ఇస్తారా? అన్నది తేల్చాలన్నారు. ప్రస్తుతం యాసంగి మొదలై రెండు నెలలు గడిచినా రైతుభరోసాపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టింది. రైతుబంధు డబ్బులు ఇవ్వకపోవడాన్ని ఎత్తిచూపింది. రైతుభరోసాపై అన్నదాతల్లో అలుముకున్న అనుమానాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సాంకేతిక అంశాలతో పాటుగా శాస్త్రీయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అయితే రైతుభరోసాను అందరికీ వర్తింపజేయాలని వేముల డిమాండ్ చేశారు.

# గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి ప్రణాళికలు

## నిర్మాణం 3.4 లక్షల చెట్లు తొలగించాలని నిర్ణయం

## 353కుటుంబాలను తరలించాల్సిక తప్పదు

తిరువనంతపురం, జనవరి 2 (విజయ భారతి):

శబరిమల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు వేశారు. అయితే ఆ విమానాశ్రయం కోసం సుమారు 3.4 లక్షల చెట్లను తొలగించాల్సి ఉంటుందని కొట్టాయం జిల్లాశాఖ ఓ నివేదికను తయారు చేసింది. దీని కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదికను రూపొందించారు. ఒకవేళ ఎయిర్‌పోర్టు నిర్మిస్తే సుమారు 353 కుటుంబాలను తరలించాల్సి వస్తుందని రిపోర్టులో పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 3.3 లక్షల రబ్బరు, 2492 టేకు, 2247 వైల్డ్ జాక్, 1131 జాక్‌ఫ్రూట్, 828 మహొగని, 184 మామిడి చెట్లను తొలగించాల్సి ఉంటుంది. చెట్లతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న ఏడు మతపరమైన ప్రదేశాలను మార్చాల్సి వస్తోందని రిపోర్టులో తెలిపారు. శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా 347 కుటుంబాలు నేరుగా నష్టపోనున్నారు. దీంట్లో 238 కుటుంబాలు చెరువెల్లి ఎస్టేట్‌లో పనిచేస్తున్నారు. ఇక్కడే చెరువెల్లి జాతి ఆవు కూడా కనిపిస్తుంది. ఒకవేళ ఎస్టేట్‌ను మార్చేస్తే, అప్పుడు ఆవుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని రిపోర్టులో వెల్లడించారు. శబరిమల విమానాశ్రయం కోసం 1039.876 హెక్టార్ల భూమి అవసరం ఉంటుంది. ఆ భూమిని మణిమాల, ఎరుమేలి సౌత్ గ్రామాల నుంచి సేకరించనున్నారు. శబరిమల యాత్రికులు, ఎన్ఆర్ఐలు, పర్యాటకులు, ఇతర ప్రయాణికుల ఉద్దేశంతో కేఎస్ఐడీసీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. శబరిమల ఎయిర్‌పోర్టుతో ట్రావెన్‌కోర్ యాత్రా స్థలాలకు వెళ్లే మార్గాలకు దారి సులువు అవుతుంది. వావరు మసీదు, మారమన్ కన్వెన్షన్, ఎటుమన్నూర్ మహాదేవ ఆలయం లాంటి ప్రదేశాలకు యాక్సిస్ పెరుగుతుంది. స్థానికంగా ఆర్థిక వ్యవస్థ బలపడనున్నది. టూరిస్టుల సంఖ్య పెరగనున్నది. కుమరొక్కం బ్యాక్‌వాటర్స్, మున్నార్ హిల్ స్టేషన్స్, గావి ఫారెస్ట్, టెక్కడీ వైల్డ్‌లైఫ్ సాంక్చురీ, పెరియార్ టైగర్ రిజర్వ్, ఇడుక్కి డ్యామ్‌కు లింకు రోడ్డు ఈజీ అవుతుంది.

# రైతు భరోసాపై కొత్తగా దరఖాస్తులు

## 14 నుంచి అమలు

హైదరాబాద్, జనవరి 2 (విజయ భారతి):

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే రైతు భరోసా పథకంపై కేబినెట్ సబ్ కమిటీ గురువారం చర్చించింది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు అధికారులు హాజరై, రైతు భరోసా విధివిధానాలపై చర్చించారు. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసా అమలుపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. పంట సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టొద్దని కమిటీ అభిప్రాయ పడినట్లు సమాచారం. రైతు భరోసా అమలు కోసం కొత్తగా రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉంది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించాలని నిర్ణయించారు. సంక్రాంతి పండుగ(జనవరి 14) నుంచి రైతు భరోసా అమలు చేసే అవకాశం ఉంది. ధరణి ప్రకారం కోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు సమాచారం. సాగు చేయని భూములు తీసేస్తే కోటి 30 లక్షల ఎకరాలకు రైతు భరోసా అందే అవకాశం ఉంది.




# 132 గంటలు రద్దీ వల్ల రోడ్లపైనే వాహనాలు

న్యూఢిల్లీ, జనవరి 2 (విజయ భారతి):

మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇప్పుడు ట్రాఫిక్ జామ్ పరంగా ఆసియాలోనే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు మొదటిస్థానంలో నిలిచింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం.. ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పీక్ అవర్స్‌లో కేవలం 10 కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతుంది. అంటే ఈ టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా దాదాపు 132 గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు. అందుకు కారణంగా బెంగళూరులో రద్దీకి తోడు నగరం వేగంగా విస్తరిస్తుండటమే. దక్షిణ, ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళ్తుంటారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీంతో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. మరోవైపు ఈ సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రావడం లేదు. నగర రోడ్లలో ప్రయాణం నరకయాతంగా మారిపోయింది. ఇక పీక్స్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్‌ను తప్పించుకోవడం పెద్ద టాస్క్‌గా మారింది. ఇక ఈ జాబితాలో బెంగళూరు తర్వాత పూణె రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ 10 కిలోమీటర్ల దూరానికి 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతోంది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లోని మనీలా (27 నిమిషాల 20 సెకన్లు) , తైవాన్‌లోని తైచుంగ్ (26 నిమిషాల 50 సెకన్లు), జపాన్‌లోని సప్పోరో (26 నిమిషాల 50 సెకన్లు), తైవాన్‌లోని (26 నిమిషాలు), జపాన్‌లోని నగోయా (24 నిమిషాల 20 సెకన్లు), ఇండొనేషియాలోని జకార్తా (23 నిమిషాల 20 సెకన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. టామ్‌టామ్ ట్రాఫిక్ సూచిక 6 ఖండాల్లోని 55 దేశాల్లో ఉన్న 387 నగరాల మీద రీసెర్చ్ చేసి నివేదిక విడుదల చేసింది. నగరాల్లో సగటు ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులతోపాటు మరికొన్ని అంశాలను ఆధారంగా చేసుకొని నివేదికను సిద్ధం చేసింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే యూకేలోని లండన్ అత్యంత నెమ్మదిగా వాహనాలు కదిలే నగరంగా నిలిచింది. ఇక్కడ సగటున 10 కిలోమీటర్ల దూరానికి 37 నిమిషాల 20 సెకన్ల సమయం పడుతుంది.



# మౌలిక వసతుల కోసం మెడికల్ విద్యార్థుల ధర్నా

కుమ్రంభీం ఆసిఫాబాద్, జనవరి 2 (విజయ భారతి):

కాంగ్రెస్ పాలనో అన్ని వర్గాల ప్రజల నుంచి నిరసన, ప్రదర్శనలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఆసిఫాబాద్‌లోని కళాశాలలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం మెడికల్ కళాశాల విద్యార్థులు ధర్నా చేపట్టారు. యూనిఫామ్‌ని ధరించి కళాశాల ఎదుట బైఠాయించారు. కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు బోధించేందుకు కనీసం అసిస్టెంట్ ప్రొఫెసర్లు కూడా లేని దుస్థితి నెలకొందని మెడికల్ విద్యార్థులు ఆరోపించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు సరైన హాస్టల్ వసతి కూడా లేదని, కనీసం తాగేందుకు మంచినీళ్లు కూడా హాస్టల్‌లో ఏర్పాటు చేయటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై కళాశాల ప్రిన్సిపాల్ అడిగేందుకు ప్రయత్నిస్తే విద్యార్థుల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. అక్టోబర్‌లో ప్రారంభం కావాల్సిన మెడికల్ కళాశాల తరగతులు డిసెంబర్లో ప్రారంభించి తమ రెండు నెలల కాలం వృథా చేశారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆసిఫాబాద్‌లోని మెడికల్ కళాశాలలో సరిపడా ప్రొఫెసర్లను నియమించాలని, హాస్టల్లో విద్యార్థుల కోసం కనీస వసతులైన కల్పించాలని వారు డిమాండ్ చేశారు.



# అన్నా వర్సిటీలో అత్యాచార ఘటనలో న్యాయ పోరాటం ఏదీ

## మీడియా దృష్టి ఆకర్శించేందుకు యత్నం-రాజకీయ పార్టీల తీరుపై మండిపడ్డ హైకోర్టు

**చెన్నై,జనవరి2(విజయ భారతి):**

అత్యాచార ఘటనలో న్యాయం చేయాలన్న డిమాండ్ పక్కకు పోయి, రాజకీయ పోరాటాలు తెరపైకి వస్తున్నాయి. ఇలాంటి సందర్భాలపై మద్రాస్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అన్నాయూనివర్సిటీ ఘటనపై విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక దాడి కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో పోలీసుల తీరు, రాష్ట్రంలో నెలకొంటున్న పరిణామాలపై మద్రాస్ హైకోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను ఒక హెచ్చరికగా భావించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపడింది. విద్యార్థినిపై లైంగిక దాడికి నిరసనగా ఆందోళన చేపట్టేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారంటూ పట్టలి మక్కల్ కట్చి పార్టీ.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పి.వేల్‌మురుగన్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌లో రాజకీయ కోణం తప్ప.. బాధితురాలికి న్యాయం చేయాలన్న తపన కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. కేవలం మీడియా దృష్టిని ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు నిరసనలను ఉపయోగించుకుంటున్నాయని, అందులో నిజాయితీ ఉండటంలేదని జస్టిస్ వేల్‌మురుగన్ అన్నారు. ఈ సందర్భంగా మీడియాపైనా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి విషయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అలాగని, సమస్యలను రిపోర్టు చేయడం సరికాదనడం తన ఉద్దేశం కాదని చెప్పారు. కొన్ని విషయాల్లో మీడియా అనుసరిస్తున్న పద్ధతి సరికాదని వ్యాఖ్యానించారు. ‘ కులం, మతం, స్త్రీ,పురుష వివక్ష తదితర అసమానతలు కొనసాగుతున్న ఈ కాలంలో జీవించి ఉండటం నాకు సిగ్గేస్తోంది. నిజంగా మనమంతా సిగ్గుపడాలి. గట్టిగా చెప్పాలంటే.. అలాంటి నేరాల్లో మనమంతా సహనిందితులమే‘ అని జస్టిస్ వేల్ మురుగన్ అన్నారు. అన్నా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థినిపై డిసెంబరు 23న రాత్రి జరిగిన లైంగిక దాడి తమిళనాట తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. తన స్నేహితుడితో కలిసి వర్సిటీ ప్రాంగణంలో మాట్లాడుతుండగా అక్కడికి ఇద్దరు వ్యక్తులు వచ్చి..ఆమె స్నేహితుడిపై దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను ఫొటోలు తీసి, తమపై ఫిర్యాదు చేస్తే వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామని బెదిరించారు. ధైర్యం చేసి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీనిని తీవ్రంగా పరిగణించిన మద్రాసు కోర్టు.. ఈ కేసు దర్యాప్తునకు కేవలం మహిళా అధికారులతోనే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఇప్పటికే ఏర్పాటు చేసింది. అంతేకాకుండా బాధితురాలికి రూ.25 లక్షల మధ్యంతర పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# అందుకే ఆ దేవుడ్ని ప్రార్థించా : అజిత్ పవర్ తల్లి

**ముంబై,జనవరి (విజయ భారతి):**

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, తన కుమారుడు మళ్లీ కలవాలని దేవుడ్ని ప్రార్థించినట్లు తెలిపారు. తన ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొత్త ఏడాది తొలి రోజైన బుధవారం అజిత్ పవార్ తల్లి ఆశా-తాయ్ పవార్, పంఢర్‌పూర్‌లోని ప్రసిద్ధ విఠల్, రుక్మిణీ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు, విడిపోయిన శరద్ పవార్ మధ్య మళ్లీ సయోధ్య కుదరాలని విఠల్ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ‘పవార్ కుటుంబంలో ఉన్న మనస్తాపాలన్నీ తొలగిపోవాలని నేను ప్రార్థించా. అజిత్, శరద్ పవార్ మళ్లీ కలవాలని నేను ప్రార్థించా. నా ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నా’ అని అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన తర్వాత అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, ప్రత్యర్థి శరద్ పవార్ వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శరద్ పవార్‌తో తన కుమారుడు మళ్లీ కలవాలని అజిత్ పవార్ తల్లి ఆశా-తాయ్ పవార్ బహిరంగంగా ప్రస్తావించడం ప్రాధాన్యత సంతరించుకున్నది. ఎన్సీపీలో కీలక నేత ప్రఫుల్ పటేల్ కూడా దీనిపై స్పందించారు. ‘శరద్ పవార్ మాకు దేవుడు లాంటివారు. పవార్ కుటుంబం ఏకమైతే నేను చాలా సంతోషిస్తా’ అని మీడియాతో అన్నారు.



# జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి : వినోద్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 2 (విజయ భారతి):**

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపాను. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. కేసీఆర్ హయాంలోనే మేము పార్లమెంట్‌లో ఒత్తిడి చేసిన ఫలితంగా హైకోర్టు జడ్జిల సంఖ్యను 42కు పెంచారు. తెలంగాణ హైకోర్టుకు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడూ 23 మందికి మించి భర్తీ చేయడం లేదు. తెలంగాణ జడ్జిల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జిలను నియమిస్తే దళిత, గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. హైకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది.. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటే తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హైకోర్టులో నలుగురు జడ్జిలు ఉన్నారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు కూడా న్యాయం జరుగుతుందన్నారు వినోద్ కుమార్. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు డబుల్ డెక్ ఫ్లై ఓవర్‌ను ఏర్పాటు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.




# మెట్రో విస్తరణపై స్పష్టత ఇవ్వాలి

## ఎమ్మెల్యే కెపి వివేకానంద డిమాండ్

**హైదరాబాద్,జనవరి2(విజయ భారతి):**

మేడ్చల్, శామీర్‌పేట వరకు మెట్రో మార్గం పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించడం ప్రజల విజయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. ఆయా మార్గాల్లో పనులను మొదటి ప్రాధాన్యంగా పెట్టుకొని పూర్తి చేయాలన్నారు. ఎప్పటిలోపు పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ’మాజీ సీఎం కేసీఆర్ మార్గంలోనే సీఎం రేవంత్‌రెడ్డి నడవక తప్పదు. మేడ్చల్, శామీర్‌పేట్ వరకు మెట్రోమార్గం పొడిగిస్తూ సీఎం చేసిన ప్రకటనతో అది రుజువైంది. మెట్రో విషయంలోనే కాదు.. జలవనరులు, విద్యుత్ శాఖలోనూ కేసీఆర్ చూపిన మార్గంలో ముందుకు వెళ్లాల్సిందేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాయదుర్గం నుంచి శంషాబాద్‌కు ప్రారంభమైన పనులను రద్దు చేసింది. ఆ పనులు మళ్లీ మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలి. సైంటిఫిక్‌గా స్టడీ చేసి పనులు ప్రారంభించిన మెట్రో రూట్‌ను రద్దు చేయొద్దు. ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేసి ఏడాది కావొస్తున్నా.. ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా వేయలేదు. ’ అని వివేకానంద అన్నారు.

# రైతు భరోసా కమిటీలతో కాలయాపన

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిజెఎల్పినేత

**హైదరాబాద్,జనవరి2(విజయ భారతి):**

కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని భాజపా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. గతేడాది డిసెంబరు 28 నాటికే ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు? రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా అడ్డుకుంటున్నదెవరు?బ్జడెట్‌లో కేటాయింపులు చేశారు కానీ, ఇప్పటివరకు ఇవ్వలేదు. 15 లక్షల మంది రైతు కూలీలకు రూ.900 కోట్లు ఇస్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించినా ఇప్పటికీ ఇవ్వలేదు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి 5 నెలలు గడచినా.. విధివిధానాలు ఖరారు చేయలేదు. ఈ నెల 4న జరిగే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోవాలని భాజపా డిమాండ్ చేస్తోందని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

# పెళ్లిపేరుతో మహిళకు వేధింపులు

## అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,జనవరి2(విజయ భారతి):**

ప్రేమ, పెళ్లి పేరుతో టీవీ సీరియల్ నటిని వేధింపులకు గురిచేసిన యువకుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఓ మహిళ(29) యూసుఫ్‌గూడ ప్రాంతంలో తన పిల్లలతో కలిసి నివసిస్తోంది. సెప్టెంబరు నెలలో ఓ సీరియల్‌లో చేస్తున్న సమయంలో బత్తుల ఫణితేజ అనే వ్యక్తితో ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. ఈ క్రమంలోనే నవంబరులో ఆమెను వివాహం చేసుకోవడానికి అతను ముందుకు రాగా.. తనకు పెళ్లై భర్తకు దూరంగా, ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్న విషయాన్ని చెప్పి.. పెళ్లికి నిరాకరించింది. దీంతో అప్పటి నుంచి అతను అసభ్యకరమైన సందేశాలు, వీడియోలు ఆమె వాట్సప్‌నకు పంపుతున్నాడు. ఆమె అత్త ఇంటి చిరునామా తెలుసుకొని అక్కడికి వెళ్లి ఆమె గురించి చెడుగా చెప్పాడు. బాధితురాలు జూబ్లీహిల్స్‌లో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో నిందితుడు కాళ్ల బేరానికి వచ్చాడు. తన ప్రవర్తన కారణంగానే ఇదంతా జరిగిందని ఆమెకు సెల్ఫీ వీడియో పంపించాడు. బాధితురాలి క్యారెక్టర్‌ను దిగజార్చేవిధంగా దుష్ప్రచారం చేయడంతో ఫణి తేజను అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్టు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

# కల్వకుంట్ల కుటుంబం జైలుకెళ్లక తప్పదు

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

**జనగాం,జనవరి2(విజయ భారతి):**

మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై మాజీ మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లు కేసీఆర్ కుటుంబం పెద్దఎత్తున తెలంగాణ వనరులను కొల్లగొట్టి అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. నీతివంతులం.. నిజాయితీపరులమని మాట్లాడుతున్న మీ కుటుంబంపై ఎందుకు ఆరోపణలు వస్తున్నాయని నిలదీశారు. కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ కేసులో ఇరుక్కొని తీహార్ జైలులో ఎన్ని రోజులు ఉందో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. అలాగే ఫార్ములా ఈ కేసులో రేపో మాపో కేసీఆర్ కుమారుడు కేటీఆర్ కూడా జైలుకు వెళ్లబోతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు కడియం శ్రీహరి. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో కేసీఆర్, హరీష్ రావు అనేక విధాలుగా సాంకేతిక తప్పులు చేశారని ఆరోపణలు గుప్పించారు. కల్వకుంట్ల కుటుంబం అంతా రేపో మాపో జైలులో ఊచలు లెక్కపెట్టబోతున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. మీరు నిజాయితీపరులు అయితే మీపై ఇన్ని కేసులు ఎందుకు నమోదు అవుతున్నాయని నిలదీశారు. 2014లో కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని.. ఇప్పుడు ఎన్నో చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుడు రూ.10 కోట్ల ఆస్తుల లేని మీకు.. ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని.. వందలాది ఎకరాల భూములు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. .

# ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు


**సూర్యాపేట, జనవరి 2 (విజయ భారతి):**

సూర్యాపేట జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. మోతె మండలం రావిపహాడ్‌లో ఎన్ఎంకే బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేపడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీపై స్థానికులు కొద్దిరోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ యజమానులు ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజా సంఘాలు ఆందోళనలు తీవ్రతరం చేశాయి. బుధవారం రావిపహాడ్‌లోని ఇథనాల్ ఫ్యాక్టరీ ఎదుట వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇథనాల్ పరిశ్రమను మూసివేయాలంటూ నినాదాలు చేశారు. ఆందోళనల నేపథ్యంలో ఇథనాల్ పరిశ్రమ ఎదుట భారీగా పోలీసులను మోహరించారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఫ్యాక్టరీని నెలకొల్పితే అడ్డుకుంటామని ఆందోళన కారులు హెచ్చరించారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేశారు.



# చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం తేదీ ఖరారు

**హైదరాబాద్, జనవరి 2 (విజయ భారతి):**



చర్లపల్లి రైల్వే టెర్మినల ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడింది. మాజీ ప్రధాని మృతి కారణంగా వారం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. ఈ మేరకు కార్యక్రమం వాయిదా పడింది. అయితే తాజాగా జనవరి 6వ తేదీన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి నేరుగా పాల్గొనగా.. ప్రధాని మోదీ మాత్రం వర్చువల్‌గా హాజరై రైల్వే టెర్మినల్‌ను ప్రారంభిస్తారు. అయితే రెండు నెలల్లో మొత్తం నాలుగు సార్లు టెర్మినల్ ప్రారంభోత్సవం వాయిదా పడడం రైల్వే వర్గాలను తీవ్రంగా నిరాశపరిచింది. మరో కొత్త తేదీ ప్రకటించడంతో ఈసారైనా ఎలాంటి అవాంతరాలూ లేకుండా కార్యక్రమం జరగాలని రైల్వే అధికారులు, తెలంగాణ వాసులు కోరుకుంటున్నారు. జనవరి 6న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు మోక్షం లభిస్తుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. చర్లపల్లి వద్ద ప్రస్తుతం 26 రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. రైల్వే అధికారులు ప్రస్తుతం ఇక్కడ 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మ్మొత్తం 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల కోసం ఉచిత వైఫై సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు రచించారు. వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సైతం సిద్ధం చేశారు. ఇది ప్రారంభమైతే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గనుంది.

# అమరావతిలో రూ.2,733 కోట్ల పనులకు పచ్చజెండా


- ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు ఓకే
- మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం
- పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టులు
- తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచాలని నిర్ణయం
- 14 అంశాల ఎజెండాలకు ఎపి క్యాబినెట్ ఆమోదం

**అమరావతి,జనవరి2(విజయ భారతి):**

అమరావతిలో రూ.2,733 కోట్లతో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్‌డీఏ 44వ సమావేశంలో నిర్ణయం తీసుకున్న రెండు పనులకు ఎపి కేబినేట్ ఆమోదముద్ర వేసింది. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది.భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారంపై సమావేశంలో చర్చ జరిగింది. అనుమతులు జారీ చేసే అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరిగినది. మంత్రివర్గ సమావేశంలో 14 అంశాల ఎజెండాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చ జరిగింది. జనవరి 8న ప్రధాని మోడీ వైజాగ్ రానున్నారు. వైజాగ్ పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచేందుకు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రామాయపట్నంలో బీపీసీఎల్ రి÷నైరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ఎ÷-లాంట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అంగీకరించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు సమాచారం.అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు గ్రీన్ సిగ్నల్ఇచ్చారు.భవనాలు, లేఔట్‌ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ.83 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ.80 కోట్ల పెట్టుబడులకు అమోదంశ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ.1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చింది. వీటితో పాటు చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది.ఎస్ఐపిబి అమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. ఈ పెట్టుబడులు వలన 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నం లో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు మంత్రి మండలి అమోదం తెలపనుంది. దీని వలన 2,400 మందికి ఉపాధి కలగనుంది. మొత్తం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు సామర్థ్యంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రోకెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మినిస్ట్రేషన్ బ్లాకులు నిర్మించ నున్నారు. వచ్చే 20 ఏళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ.



88,747 కోట్ల ఆదాయం రానుంది.. 2029లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తి కానుంది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ. 80 కోట్ల పెట్టుబడులకు అమోదం తెలపనుంది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. దీని ద్వారా 2,381 మందికి ఉపాధి కలుగనుంది..దీనికి కూడా క్యాబినెట్ ఆమోదం తెలపనుంది.. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు.. వీటితోపాటు సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉంది. గడిచిన ఆరు నెలల పాలన రానున్న ఏడాది పాలనలో తీసుకురావాల్సిన మార్పులు చేర్పులపై మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మంత్రులందరి నుంచి పర్ఫామెన్స్ రిపోర్టులను తీసుకున్న సీఎం... వాటి పైన, తన వద్ద ఉన్న రిపోర్టుల వివరాలతో కలిపి క్యాబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.



# ఏపీ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర

**అమరావతి, జనవరి 2 (విజయ భారతి):**

ఏపీ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం మంత్రివర్గ సమావేశం రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా14 అంశాలపై చర్చ జరుగగా అన్నింటికీ ఆమోదం వ్యక్తం చేసింది. ముఖ్యంగా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహకాల బోర్డు తెలిపిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెట్టుబడుల వల్ల 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందని వెల్లడించింది . అమరావతిలో రూ. 2,733 కోట్ల పనులకు, రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ నిర్మాణానికి, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. నంద్యాల, కడప, కర్నూల్ జిల్లాలో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు.. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే 500 పీబీజీ ప్లాంట్లకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. సీఆర్‌డీఏ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులకు మంత్రివర్గం ఆమోదించింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు, భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతుల జారీ అధికారాన్ని మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్టసవరణకు అనుమతి ఇచ్చింది.

**పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటు**

పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఉన్న 50 పడకల ఈఎస్ఐ ఆస్పత్రిని వంద పడకలు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ఏపీ కేబినెట్ సమ్మతించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు,



# బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేత

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై హైకోర్టు ఆగ్రహం

**అమరావతి,జనవరి2(విజయ భారతి):**

రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. నిందితుడు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా అని వ్యాఖ్యానించింది. ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. పిటిషనర్‌కు పూర్వ నేర చరిత్ర ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు. అనుచిత పోస్టుల వ్యవహారంలో నమోదైన 2 కేసుల్లో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైందని చెప్పారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యవహారంలో బోరుగడ్డ అనిల్‌పై అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయన బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకోగా.. తాజాగా గురువారం హైకోర్టు కొట్టివేసింది. వైకాపా అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో బోరుగడ్డ అనిల్ అరాచకానికి హద్దే లేకుండా పోయింది. పోలీసులు సైతం అతనివైపు చూడాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాడు. గుంటూరు నగరానికి చెందిన అనిల్.. కేంద్రమంత్రిగా పని చేసిన రాందాస్ అఠావలె అనుచరుడిగా చెప్పుకొంటూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా చలామణి అయ్యాడు. జగన్‌ను అన్నా అని సంబోధిస్తూ తానూ పులివెందులకు చెందినవాడినేనంటూ వైకాపాతో అంటకాగాడు. జగన్‌కు తొత్తుగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలు, ప్రతిపక్షనేతలపై సభ్యసమాజం తలదించుకునేలా సామాజిక మాధ్యమాలు, టీవీ డిబేట్‌లలో ఇష్టానుసారం దూషణలు చేశాడు. వైకాపా ఐదేళ్ల పాలనలో జగన్‌కు వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడినా వారిపై అసభ్యకర పదజాలంతో విరుచుకుపడేవాడు. జగన్‌ను వ్యతిరేకిస్తూ మాట్లాడితే చంపేస్తానంటూ బెదిరింపులకు దిగేవాడు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ప్రతిపక్షాలకు చెందిన మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడి దూషించేవాడు. అప్పట్లో జగన్ పేరు చెప్పి గుంటూరు నగరంలో దందాలు, దౌర్జన్యాలతో హల్‌చల్ చేశాడు. నాడు అధికార పార్టీ వైకాపా అండదండలు ఉండటంతో ఇష్టారాజ్యంగా చెలరేగిపోయాడు. జగన్ పేరు చెబుతుండటంతో పోలీసుల అతని వైపు కన్నెత్తి చూడలేదు.

# బస్సులపై తెగిపడ్డ విద్యుత్ వైర్లు

## దివాకర్ బస్సులు దగ్ధం

**అనంతపురం,జనవరి2(విజయ భారతి):**

అనంత నగరంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బస్సులు దగ్ధమయ్యాయి. అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జేసీ దివాకర్ రెడ్డికి చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు దగ్ధమయ్యాయి. బస్సులపై కేవీ 11 వైర్ తెగి నిప్పురవ్వలు పడడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు చుట్టుప్రక్కల వ్యాపించాయి. దీంతో భయాందోళనలకు గురైన స్థానికులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదంలో 4 బస్సులు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదం గురువారం తెల్లవారుజామున జరిగింది. బస్సుల వద్ద ఎవరూ లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# స్టీల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

## ఏడుగురు కార్మికులకు గాయాలు

**తిరుపతి,జనవరి2(విజయ భారతి):**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెన్నేపల్లి వద్ద ఎంఎస్ అగర్వాల్ స్టీల్ ఫ్యాక్టరీలో బుధవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. పరిశ్రమలోని ఫర్నేస్ బాయిలర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. పెద్ద శబ్దంతో బాయిలర్ పేలిపోయింది. ఆ సమయంలో అక్కడ పనిచేస్తున్న ఏడుగురు కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిని నాయుడుపేట, నెల్లూరు ఆస్పత్రులకు తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, స్టీల్‌ప్లాంట్‌లో రాత్రి షిఫ్టులో 50 నుంచి 70 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. వీరంతా బీహార్‌వాసులేనని స్థానికులు చెబుతున్నారు. యాజమాన్యం వివరాలు చెప్పకుండా గోప్యత పాటిస్తుండటంతో అంతా అయోమయం నెలకొంది.

# కానిస్టేబుల్ పరుగు పందెంలో అపశృతి

## అస్వస్థతకు గురై యువకుడి మృతి

**అమరావతి, జనవరి 2 (విజయ భారతి):**

ఆంధ్రప్రదేశ్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియకు సంబంధించిన దేహదారుఢ్య పరీక్షలో అపశ్రుతి చోటు చేసుకుంది. కృష్ణా జిల్లాలో గురువారం జరిగిన 1600 మీటర్ల పరుగు పందెంలో ఏ కొండూరు గ్రామానికి చెందిన చంద్రశేఖర్(26) అనే యువకుడు తీవ్ర అస్వస్థతకు లోనై కిందపడిపోయాడు. దీంతో పోలీసు సిబ్బంది వెంటనే చికిత్స కోసం యువకుడిని ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో డిసెంబర్ 30 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు ఫిజికల్ మెజర్‌మెంట్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్‌లు జరుగుతున్నాయి. దీంట్లో భాగంగా ప్రతి రోజూ ఆయా కేంద్రాల్లో 600 మంది చొప్పున అభ్యర్థులకు ఈవెంట్లు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో 6,100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 నవంబర్ 28న నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. గతేడాది జనవరి 22న ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించి ఫిబ్రవరి 5న ప్రిలిమ్స్ ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95,209 మంది అభ్యర్థులు ఫిజికల్ టెస్టులకు ఎంపికయ్యారు.

# ముండ్లమూరులో మరోసారి భూకంపనలు

**అమరావతి, జనవరి 2 (విజయ భారతి):**

ప్రకాశం జిల్లాలో మరోసారి భూప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. గురువారం మధ్యాహ్నం జిల్లాలోని రేపాయి, ముండ్లమూరు మండలంలోని గ్రామాల్లో సెకన్ పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనకు గురైన స్థానికులు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. గత నెల ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలంలో గత నెల 21,22వ తేదీల్లో వరుసగా ఉదయం 10.35 నుంచి 10.40 గంటల మధ్య కొన్ని క్షణాలపాటు రెండురోజులు భూమి కంపించడంతో ప్రజలు ఆందోళనకు లోనయ్యారు. ముండ్లమూరు, శింగన్నపాలెం, వేంపాటు, పెద్దఉల్లగల్లు, పసుపుగల్లు గ్రామాల్లో భూమి కంపించిందని స్థానికులు ఆందోళనకు గురయ్యారు. తాజాగా గురువారం కూడా ఇదే మండలంలోని పలు గ్రామాల్లో భూమి కంపించడం ఆందోళనకు గురి చేస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు.

# గోవాలో ఏపీ యువకుడి దారుణ హత్య

**హైదరాబాద్, జనవరి 2 (విజయ భారతి):**



న్యూ ఇయర్ వేడుకల వేళ గోవాలో దారుణం జరిగింది. కొత్త సంవత్సరం వేడుకలకు గోవా వెళ్లిన ఆంధ్రప్రదేశ్ యువకుడిని దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. న్యూ ఇయర్ వేడుకల కోసం తాడేపల్లిగూడెం నుంచి ఓ ఎనిమిది మంది యువకులు గోవా వెళ్లారు. డిసెంబర్ 29వ తేదీన అర్ధరాత్రి గోవాలోని ఓ రెస్టారెంట్‌లో 8 మంది దిగారు. 31న అర్ధరాత్రి ఫుడ్ ఆర్డర్ విషయంలో వీరికి.. రెస్టారెంట్ సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఫుడ్ రేట్ల గురించి ప్రశ్నించిన యువకులపై రెస్టారెంట్ నిర్వాహకులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో రవితేజ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా రవితేజ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై రవితేజ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# మను భాకర్‌కు ఖేల్ రత్న

## ఖేల్ రత్న అవార్డుల ఎంపిక ప్రక్రియ

## మను భాకర్, చెస్ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ ఎంపిక

## 32 మంది క్రీడాకారులకు అర్జున అవార్డు

## జనవరి 17న రాష్ట్రపతి భవన్‌లో ప్రదానం

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందజేత

2024 సంవత్సరానికి గాను భారతదేశ అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు మహిళా షూటర్ మను భాకర్,చెస్ గ్రాండ్ మాస్టర్ డి. గుకేశ్ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని క్రీడా మంత్రిత్వ శాఖ జనవరి 2న అధికారికంగా ప్రకటించింది. ఖేల్ రత్న అవార్డుకు మొత్తం నలుగురు క్రీడాకారులను ఎంపిక చేశారు. మను భాకర్,డి. గుకేశ్‌తో పాటు భారత పురుషుల హాకీ జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్,పారాలింపిక్స్ హై జంప్‌లో రజత పతకం సాధించిన ప్రవీణ్ కుమార్ కూడా ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. క్రీడా మంత్రిత్వ శాఖ అర్జున అవార్డుల కోసం 17 మంది పారా అథ్లెట్లతో సహా 32 మంది అథ్లెట్లను ఎంపిక చేసింది. ఇటీవల ఖేల్ రత్నకు సిఫార్సు చేసిన అథ్లెట్ల జాబితాలో మను బాకర్ పేరు లేదని కొన్ని వార్తా నివేదికలు పేర్కొనడంతో పెద్ద దుమారం చెలరేగింది. మను తండ్రి రామ్ కిషన్, కోచ్ జస్పాల్ రాణా స్నబ్‌పై మండిపడ్డారు. అయితే నామినేషన్ దాఖలు చేసే సమయంలో తన తప్పు జరిగి ఉండవచ్చని మను భాకర్ పేర్కొంది. 22 ఏళ్ల మను భాకర్ ఆగస్టులో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లలో కాంస్య విజేత ప్రదర్శనతో ఒలింపిక్స్‌లో ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు గెలుచుకున్న తొలి ఇండియన్ అథ్లెట్‌గా నిలిచారు. అదే గేమ్స్‌లో హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత హాకీ జట్టు వరుసగా రెండో కాంస్య పతకాన్ని సాధించింది. ఇక 18 ఏళ్ల గుకేశ్ గత ఏడాది చెస్ ఒలింపియాడ్‌లో చారిత్రాత్మక స్వర్ణం సాధించాడు. అవార్డ్ గ్రహీతలకు రాష్ట్రపతి భవన్‌లో 17 జనవరి, 2025 (శుక్రవారం) ప్రత్యేకంగా ఏర్పాటు చేసి భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులను ఇవ్వనున్నారు.

**అర్జున అవార్డులు వీరికే..**



జ్యోతి యర్రాజి (అథ్లెటిక్స్)
అన్ను రాణి (అథ్లెటిక్స్)
నీతు (బాక్సింగ్)
సావీతీ (బాక్సింగ్)
వంతిక అగర్వాల్ (చెస్)
సలీమా (హాకీ)
అభిషేక్ (హాకీ)
సంజయ్ (హాకీ)
జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ)
సుఖ్‌జీత్ సింగ్ (హాకీ)
స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్)
సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్)
అభయ్ సింగ్ (స్క్వాష్)
సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్)
అమన్ (రెజ్లింగ్)
రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్)
ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్)
జీవాంజి దీప్తతి ((పారా అథ్లెటిక్స్)
అజీత్‌సింగ్ ((పారా అథ్లెటిక్స్)
సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్)
ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్)

అర్జున అవార్డులు వీరికే..
హెచ్. హెూకాటో సీమ (పారా అథ్లెటిక్స్)
సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్)
నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్)
నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్)
తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్)
నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్)
మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్)
కపిల్ పర్మార్ (పారా జుడో)
మోనా అగర్వాల్ (పారా షూటింగ్)
రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్)
అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్)
సుచా సింగ్ (అథ్లెటిక్స్)
మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్)
ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు)
సుభాష్ రాణా (పారా షూటింగ్)
దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్)
సందీప్ సంగ్వాన్ (హాకీ)
లైఫ్‌టైం కేటగిరీలో..
మురళీధరన్ (బ్యాడ్మింటన్)
అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్)





## రోహిత్ శర్మ రిటైరైతే అస్సలు షాక్ అవ్వను

### భారత్ మాజీ కోచ్, మాజీ క్రికెటర్, కమెంటేటర్ రవి శాస్త్రి

గత కొన్ని రోజులుగా రోహిత్ శర్మ రిటైర్మెంట్ పై ఊహాగానాలు కొనసాగుతోన్నాయి. ముఖ్యంగా అతడు టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకుంటాడని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ ఘోరంగా విఫలమయ్యారు. ఐదు ఇన్నింగ్స్‌లలో నాలుగు సింగిల్ డిజిట్ స్కోర్‌లను నమోదు చేశాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో 6.2 సగటుతో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో అతన్ని జట్టు నుంచి తప్పించాలని డిమాండ్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో టెస్ట్ క్రికెట్ రోహిత్ వీడ్కోలు పలికే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. గురువారం ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ప్రెస్ కాన్ఫరెన్స్ తర్వాత రోహిత్ రిటైర్మెంట్ ఊహాగానాలు మరింత తీవ్రమయ్యాయి. ఐదో టెస్ట్ కోసం రెగ్యులర్ కెప్టెన్ ప్లేయింగ్ 11లో కనిపిస్తాడో లేదో నిర్ధారించడానికి గంభీర్ నిరాకరించాడు. తాజాగా రోహిత్ ఆటపై భారత్ మాజీ కోచ్, మాజీ క్రికెటర్, కమెంటేటర్ రవి శాస్త్రి స్పందించారు. అతని కష్టాలు కొనసాగితే రోహిత్ కెరీర్ త్వరగా ముగియవచ్చని పేర్కొన్నాడు. పెర్త్‌లో జరిగిన ఓపెనింగ్ టెస్ట్‌కు భారత కెప్టెన్ దూరమయ్యాడు. కానీ అతను లేకుండానే జట్టు విజయం సాధించగలిగిందని గుర్తు చేశాడు. "అతను తన కెరీర్‌పై కాల్ తీసుకుంటాడు. అయితే అతనేము యువకుడు కాదు. రోహిత్ శర్మ రిటైరైతే అస్సలు షాక్ అవ్వను" అని శాస్త్రి పేర్కొన్నాడు. చాలా మంది యువ ఆటగాళ్లు ఉన్నారని చెప్పాడు. నాణ్యమైన ఆటగాడు శుభ్‌మన్ గిల్ ఉన్నాడు. కానీ అతను ఆడలేదు. అతను బెంచ్ మీద కూర్చుని ఏమి చేస్తున్నాడు అని ప్రశ్నించాడు. సిడ్నీలో జనవరి 3 నుంచి ఐదో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ఆడే భారత జట్టులో కీలక మార్పులు చేసే అవకాశం కనిపిస్తోంది. తుది జట్టులో రోహిత్ శర్మ, రిషబ్ పంత్ ఆడడంపై సందిగ్ధత కొనసాగుతోంది.





## టెస్ట్ జట్టు కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ??

### నాయకత్వ పాత్ర పోషించొచ్చని గుప్పుగా వార్తలు

భారత టెస్ట్ జట్టు కెప్టెన్ గా విరాట్ కోహ్లీ ఎంపికయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ



కెప్టెన్సీ బాధ్యతల కారణంగా రాణించలేకపోతున్నాడు. స్వదేశంలో జరిగిన న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ లో కూడా రోహిత్ ఆకట్టుకోలేదు. ఇక ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ పేలవంగా ఆడుతున్నాడు. హిత్ 15 ఇన్నింగ్స్‌లలో కేవలం 10.93 సగటుతో 164 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ ఉంది. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న సిరీస్ లో కేవలం 31??పరుగులే చేశాడు. ఒకసారి మాత్రమే రెండంకెల స్కోరు చేశాడు. దీంతో అతను టెస్ట్ జట్టు నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కొందరైతే రిటైర్మెంట్ ప్రకటించాలంటున్నారు. భారత్ ప్రస్తుత సిరీస్ లో వెనకంజలో ఉంది. ఆస్ట్రేలియా2-1 ఆధిక్యంలో కొనసాగుతోంది. సిడ్నీలో జరిగే ఐదో టెస్ట్ లో భారత్ గెలవాలని పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలోనే రోహిత్ శర్మ తన కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకునే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. చివరి టెస్ట్ లో రోహిత్ ఆడతాడా లేదా అనేది కూడా సందేహంగానే మారింది. చివరి టెస్ట్ లో రోహిత్ శర్మను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చుకుంటారా లేదా అని ధృవీకరించడానికి కోచ్ గౌతమ్ గంభీర్ నిరాకరించాడు. పిచ్ ను పరిశీలించి తుది జట్టును ప్రకటిస్తామని చెప్పాడు. దీంతో రోహిత్ ఆడడంపై సందిగ్ధత నెలకొంది. ఆస్ట్రేలియాతో సిరీస్ తర్వాత రోహిత్ భారత టెస్ట్ జట్టు కెపెన్సీని వదులుకునే అవకాశం ఉంది. అలా అని వెంటనే రిటైర్మెంట్ ప్రకటించకపోవచ్చని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇప్పటికే జట్టులో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని మరింతగా పెంచకుండా ఉండేందుకు రోహిత్ అలాంటి నిర్ణయాన్ని విరమించుకోవచ్చని తెలుస్తోంది. రోహిత్ వెంటనే రిటైర్మెంట్ తీసుకుంటే జట్టును అనిశ్చితి స్థితిలోకి నెట్టివేస్తుందన భావిస్తున్నారు.

## తుది జట్టు కూర్పుపై సమాలోచనలు


### కసరత్తు చేస్తున్న గంభీర్, రోహిత్

### రిషబ్ పంత్ స్థానంలో ధృవ్ జురెల్ జట్టులోకి?

### పిచ్ పరిశీలించిన తర్వాతే ప్రకటిస్తామన్న గంభీర్

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీలో జరగబోయే ఐదో టెస్ట్ లో గెలవాలన టీమిండియా పట్టుదలగా ఉంది. అయితే తుది జట్టు కూర్పుపై జట్టు మేనేజ్ మెంట్ చర్చలు కొనసాగిస్తోంది. ఇండియా ఈ సిరీస్ లో మ్యాచ్ మ్యాచ్ కు మార్పులు చేస్తూనే వచ్చింది. మొదటి మ్యాచ్ లో రోహిత్ ఆడలేదు. మొదటి మ్యాచ్ లో ధృవ్ జురెల్, పడిక్కల్ ఆడాడు. రెండో టెస్ట్ కు వచ్చేసారికి రోహిత్, శుభ్ మన్ గిల్, రవిచంద్రన్ అశ్విన్ జట్టులోకి వచ్చారు. రెండో టెస్ట్ నుంచి వాషింగ్టన్ సుందర్, ధృవ్ జురెల్, పడిక్కల్ తప్పించారు. మూడో టెస్ట్ కు వచ్చేసారికి అశ్విన్ స్థానంలో రవీంద్ర జడేజాను తీసుకున్నారు. హర్షిత్ రాణా స్థానంలో ఆకాశ్ దీప్ ను తీసుకున్నారు. నాలుగో టెస్ట్ కు వచ్చేసారికి గిల్ తప్పించి అతన స్థానంలో వాషింగ్టన్ సుందరు తీసుకున్నారు. అయితే రెండు మూడు టెస్ట్ ల్లో బ్యాట్స్ మెన్లు మార్చలేదు. కానీ నాలుగో టెస్ట్ లో శుభ్ మాన్ గిల్ తప్పించారు. అయినప్పటికీ భారత్ ఓడిపోయింది. దీంతో ఐదో టెస్ట్ జట్టు కూర్పులో కీలక మార్పు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆకాశ్ దీప్ గాయం కారణంగా చివరి టెస్ట్ కు దూరమయ్యాడు. అతడి స్థానంలో ఎవరిని తీసుకుంటారనేది స్పష్టత లేదు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ ప్రస్తుతం %శ×%లో రిషబ్ పంత్ స్థానం గురించి చర్చిస్తున్నట్లు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది. మెల్ బోర్న్ లో రిషబ్ పంత్ ఆటతీరును మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తప్పబట్టిన తీరు తెలిసిందే. దీంతో రిషబ్ పంత్ స్థానంలో ధృవ్ జురెల్ తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పంత్ ఈ సిరీస్ లో ఏడు ఇన్నింగ్స్‌లలో కేవలం 154 పరుగులు చేశాడు. దీంతో అతన్ని తప్పించాలని డిమాండ్ వచ్చింది. అయితే పెర్త్ టెస్ట్ లో ఆడిన ధృవ్ జురెల్ ఆకట్టుకోలేకపోయాడు. రెండు ఇన్నింగ్స్ ల్లో 11, 1 పరుగులు చేశాడు. అంతే కాకుండా వాషింగ్టన్ సుందర్, జడేజా ల్లో ఒకరిని మాత్రమే తుది జట్టుకు తీసుకునే అవకాశం ఉంది. ఆకాశ్ దీప్ స్థానంలో రాణాను తీసుకునే అవకాశం ఉంది. లేకుంటే ప్రసిద్ధ్ కృష్ణను కూడా తీసుకునే అవకాశం ఉంది. అతనికి ఈ సిరీస్ లో ఆడే అవకాశం లభించలేదు. పిచ్ పరిశీలించిన తర్వాతే తుది జట్టును ప్రకటిస్తామని కోచ్ గంభీర్ స్పష్టం చేశాడు.

# పెళ్లి చేసుకున్న పుట్టబుమ్మ సింగర్




బుట్ట బొమ్మ సాంగ్ ఫేం బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. తన చిరకాల స్నేహితురాలు ఇన్ఫ్లుయెన్సర్ ఆష్నా ష్రాఫ్‌ను వివాహం చేసుకున్నాడు. అర్మాన్ మాలిక్ ఆగస్ట్ 2023లో ఆష్నా ష్రాఫ్‌కి ప్రపోజ్ చేశాడు. దీంతో ఆగష్టులోనే ఈ జంట నిశ్చితార్థం జరిగింది. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కాగా వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు అర్మాన్. ఈ పోస్ట్‌కి 'నువ్వు నా ఇల్లు' అంటూ రాసుకోచ్చాడు. అల్లు అర్జున్ నటించిన అలా వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మ సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యాడు అర్మాన్. ఇదే కాకుండా వరుణ్ తేజ్ నటించిన తొలిప్రేమ, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా తదితర సినిమాలలో పాటలు పాడాడు ఈ బాలీవుడ్ సింగర్.

# పాటల కోసమే రూ. 75 కోట్లు

తమిళ దిగ్గజ దర్శకుడు శంకర్ సినిమాలంటేనే భారీ బడ్జెట్‌తో ఉంటాయి. స్టంట్స్‌కే కాదు సినిమాలో వచ్చే పాటల కోసం కూడా డబ్బులను కోట్లల ఖర్చు చేస్తుంటాడు శంకర్. అయితే శంకర్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. రామ్ చరణ్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో కియరా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇండియన్ 2 వంటి డిజాస్టార్ తర్వాత ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు శంకర్. అయితే ఈ సినిమాకు పాటలకు సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్‌ను పంచుకుంది చిత్రబృందం. ఈ సినిమాలో కేవలం పాటల కోసమే రూ. 75 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ విషయాన్ని సినీ విశ్లేషకుడు తరుణ్ ఆదర్శ్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ సినిమాలో ఒక్కో పాటకు ఒక్కో ప్రత్యేకత ఉన్నట్లు వెల్లడించాడు. ఈ మూవీలోని ఫస్ట్ సింగిల్ జరగండి జరగండి సాంగ్‌కు ప్రభుదేవా కొరియోగ్రఫీ చేయగా.. 600 మంది డాన్సర్లు ఈ పాటలో పాల్గోన్నట్లు తెలిపింది. 13 రోజుల పాటు షూటింగ్ చేసిన ఈ సాంగ్‌లో. 70 అడుగుల ఎత్తయిన కొండ, విలేజ్ సెట్, అందుకు తగిన కాస్ట్యూమ్స్, అన్నింటినీ పర్యావరణహితమైన జనపనారతో తయారు చేసినట్లు ప్రకటించింది.

# ఆ ఘటనలో అల్లు అర్జున్‌ది తప్పు లేదు : బోనీకపూర్

పుష్ప-2 స్క్రీనింగ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై బాలీవుడ్ ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ తాజాగా స్పందించారు. తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ తప్పేమీ లేదన్నారు. మహిళా అభిమాని మృతికి అల్లు అర్జున్‌ని బాధ్యుడిని చేయడం సరికాదన్నారు. ఈ ఘటనలో బన్నిని నిందించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. జనాలు ఎక్కువగా రావడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని అన్నారు. 'సౌత్ ఇండియాలో హీరోలకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. తమిళ్, తెలుగు స్టార్ హీరోల సినిమాలు విడుదల సమయంలో థియేటర్ల వద్ద వేలాది మంది బారులు తీరడం నేను స్వయంగా చూశాను. నేను నిర్మించిన అజిత్ సినిమాని చూసేందుకు అర్ధరాత్రి 1 గంటకు థియేటర్‌కు వెళ్లా. అప్పుడు థియేటర్ వెలుపల 20 వేల నుంచి 25 వేల మంది అభిమానులు ఉన్నారు. అంతమందిని చూసి నేను ఒక్కసారిగా షాక్ అయ్యాను. ఇక సినిమా షో ముగించుకుని 3:30 నుంచి 4 గంటల మధ్య బయటకు వచ్చా. అప్పుడు కూడా చాలా మంది థియేటర్ బయట ఉన్నారు. రజినీకాంత్, చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్, మహేష్ బాబు వంటి అగ్ర నటుల చిత్రాల విడుదల సమయంలో ఇలానే జరుగుతుంది. ఆయా స్టార్స్ సినిమాల రిలీజ్‌లకు పెద్ద ఎత్తున అభిమానులు తరలి వస్తారు. అలా జనాలు పరిమితికి మించి రావడం వల్లే సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఇందులో అల్లు అర్జున్ తప్పేమీ లేదు. ఆయన్ని నిందించాల్సిన అవసరం లేదు' అని బోనీ కపూర్ చెప్పుకొచ్చారు. కాగా, పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది. మరోవైపు నాంపల్లి కోర్టు అతడికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. ఈ రిమాండ్ ఇటీవలే ముగియడంతో ఆయన వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. అప్పుడే అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో రేపు విచారణ జరగనుంది.






# లవ్ స్టోరీని రివీల్ చేసిన క్రీర్తిసురేష్



'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్. తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ ను కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత నెల గోవాలో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఆంటోనీతో తన ప్రేమబంధాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది కీర్తి సురేశ్. 12వ తరగతి చదువుతున్నప్పుడే తాను ఆంటోనీతో ప్రేమలో పడినట్లు చెప్పుకొచ్చింది. తన కంటే ఆంటోనీ ఏడేళ్లు పెద్ద అని.. 15 ఏళ్ల నుంచి ఇద్దరం ప్రేమించుకుంటున్నట్లు తెలిపింది. తొలిసారి 2010లో ఆంటోనీ తనకు ప్రపోజ్ చేసినట్లు చెప్పుకొచ్చింది. 2016 నుంచి ఇద్దరి బంధం మరింత బలపడిందని.. తనకు ఆంటోనీ ప్రామిస్ రింగ్‌ను బహుమతిగా ఇచ్చినట్లు తెలిపింది. పెళ్లి చేసుకునే వరకూ ఆ రింగ్‌ను తీసేయలేదని చెప్పింది. తాను నటించిన సినిమాల్లో కూడా ఆ రింగ్‌ను గమనించొచ్చని పేర్కొంది. 'మేమిద్దరం వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచడానికే ఇష్టపడతాం. ఎన్నో సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నా.. పెళ్లి ఫిక్స్ అయ్యే వరకూ మా ప్రేమ విషయం సీక్రెట్‌గానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. నేను ఆంటోనీతో ప్రేమలో ఉన్నట్లు నా స్నేహితులు, ఇండస్ట్రీలో కొంతమందికి మాత్రే తెలుసు. సమంత, విజయ్, అట్లీ, ప్రియా, ప్రియదర్శన్ వంటి వారికి మాత్రమే మా ప్రేమ గురించి తెలుసు. 2017లో మేమిద్దరం మొదటిసారి విదేశాలకు కలిసి వెళ్లాం. 2022లో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చాం. 2024 డిసెంబర్‌లో ఒక్కటయ్యాం. ఆంటోనీ నా కెరీర్‌కు చాలా సపోర్ట్ ఇస్తాడు. తను నా జీవితంలోకి రావడం నిజంగా నా అదృష్టం' అని తన ప్రేమ కథను వివరించింది ఈ మహానటి.

# త్రిబాణధారి బార్బరిక్‌తో ప్రేక్షకుల ముందుకు సత్యరాజ్

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి కాంపౌండ్ నుంచి మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం నుంచి తాజాగా సత్యరాజ్ పాత్ర లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. సత్యరాజ్ ఈ చిత్రంలో డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్రలో నటిస్తున్నాడు. బార్బారిక్ ప్రపంచంలో సత్యరాజ్ పాత్ర కీలకంగా సాగనున్నట్టు పోస్టర్‌తో తెలియజేశాడు డైరెక్టర్. ఈ మూవీ టీజర్‌ను జనవరి 3న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. రామాయణ, మహాభారతాల పాత్రలను తీసుకుని ఇప్పటికే చాలా సినిమాలు రాగా.. తాజాగా ఇదే జోనర్‌లో భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా ఈ సినిమా వస్తుంది. ఎవరు తాతా ఇతను..? అని చిన్నారి అడుగగా.. ప్రపంచం గుర్తించని గొప్ప యోధుడమ్మా.. భీష్ముడా తాతా..? హాహ కాదమ్మా.. అంటూ సాగే డైలాగ్స్‌తో మాధవా.. వెయ్యేనుగుల బలశాలి భీముడికి మనవడిని. ఘటోత్కచుడుకు కుమారుడిని అంటూ బార్బరిక్ పాత్రను ఎలివేట్ చేసే ఇంట్రడక్షన్ వీడియో స్టన్నింగ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిధాలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో వశిష్ఠ ఎన్ సింహా, సంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్ర, ఉదయ భాను ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# సెన్సార్ పూర్తి చేసుకున్న గేమ్ ఛేంజర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ మూవీ గేమ్ ఛేంజర్. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అభిమానుల ఎదురుచూపులకు బ్రేక్ చేస్తూ.. జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 8 రోజులు కూడా లేకపోవడంతో తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది ఈ చిత్రం. పొలిటికల్ థ్రిల్లర్‌గా రానున్న ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. రన్ టైం విషయానికి వస్తే.. 165.30 నిమిషాల (2:45 గంటలు) రన్‌టైమ్‌తో ఈ సినిమా అలరించడానికి సిద్ధమైంది. మరోవైపు ఈరోజు సాయంత్రం 5 గంటలకు ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఈ సినిమాలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించబోతున్నాడు. రామ్‌నందన్ అనే యువ ఐఏఎస్ అధికారిగా కనిపించడంతో పాటు, తండ్రి అప్పన్న పాత్రనూ ఆయనే చేశారు. కియరా అద్వాని, అంజలి, సముద్రఖని, సునీల్, శ్రీకాంత్, నాజర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# బాలయ్య కొత్త పాట రిలీజ్



సింహా సినిమాలో దబిడి దిబిడే అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పే డైలాగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడిదే డైలాగ్‌ను పాటగా మార్చేసి ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్‌ను ఇవాళ సాయంత్రం 5:16 గంటలకు లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సాంగ్ లుక్ విడుదల చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా స్టైలిష్ మాస్ డ్యాన్స్ ఉండబోతున్నట్టు లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4నలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనున్న విషయం తెలిసిందే.

EDITOR: - KOLLURU KUMAR YADAV H NO 1-54/10/1 MADINAGUDA MIYAPUR HYDERABAD PINCODE 500049
CELL: 9866222088 ,9966222088 GMAIL : kumaryadav5861@gmail.com, Ranga Reddy Dist